https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 231 | కర్నూలు | శుక్రవారం, 5 జనవరి 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 12 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# కేసీఆర్‌కు జగన్ పరామర్శ

- ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్, జనవరి4(శ్రీచక్ర) : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌ను ఏపీ సీఎం వైఎస్ జగన్ గురువారం పరామర్శించారు. ప్రత్యేక విమానంలో తాడేపల్లి నుంచి బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం బంజారాహిల్స్ లోని నందినగర్ లో కేసీఆర్ నివాసానికి జగన్ చేరుకున్నారు. అక్కడ జగన్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం, కేసీఆర్ ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కాగా, ఇటీవలే కేసీఆర్ తన ఫామ్‌హౌజ్ లో జారిపడడంతో తుంటి ఎముక విరిగిన విషయం తెలిసిందే. సోమాజీగూడ యశోద ఆస్పత్రిలో ఆయనకు వైద్యులు హిప్ రీప్లేస్మెంట్ సర్జరీ చేశారు. అనంతరం కొద్ది రోజుల చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం గాయం నుంచి కోలుకుంటున్నారు. సీఎం కేసీఆర్ ను పరామర్శించిన అనంతరం సీఎం జగన్ లోటస్ పాండ్‌కు వెళ్ళారు. దాదాపు రెండేళ్ల తర్వాత జగన్, లోటస్ పాండ్ లో నివాసానికి వెళ్లనున్నారు.




## వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

- బీసీలను నాయకులుగా చేసిన ఘనత ఎన్టీఆర్‌దే
- ఆ సంప్రదాయాన్ని టీడీపీ కొనసాగిస్తోంది
- ఎందరో నేతలను నాయకులగా తీర్చిదిద్దాం
- జయమో బీసీ సదస్సులో చంద్రబాబు పిలుపు

2

# రాహుల్ సమక్షంలో కండువా కప్పిన ఖర్గే




కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల

కాంగ్రెస్ అతిపెద్ద సెక్యులర్ పార్టీ అన్న షర్మిల

పార్టీ ఆదేశిస్తే..అండమాన్ వెళ్లమన్నా వెళతా

తండ్రి వైఎస్ అడుగుజాడల్లో నడుస్తానని ప్రకటన

రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే కోరిక

2

## సామాజిక సాధికార యాత్ర

# సూపర్ సక్సెస్

- హాజరైన డిప్యూటీ సిఎం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మేయర్
- కార్యకర్తకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకుంటాను
- దానికోసం ఎంతవరికైనా వెళ్తాను : పాణ్యం ఎమ్మెల్యే కాటసాని





కల్లూరు, జనవరి 4(శ్రీచక్ర) : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు చెన్నమ్మ సర్కిల్లో పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన “సామాజిక సాధికార యాత్రకు” డిప్యూటీ సిఎం నారాయణ స్వామి,ఎంపీలు మద్దెల గురుమూర్తి,గోరంట్ల మాధవ్,సంజీవ్ కుమార్,ఎమ్మెల్యే లు హాఫీజ్ ఖాన్,సుధాకర్ బాబు,నగర మేయర్ బీవై రామయ్య,పాణ్యం యువనేత కాటసాని శివ నరసింహ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ముందుగా కె.ఎస్.ఆర్ కన్వెన్షన్ ( హ్యాంగౌట్) నుండి బస్సులో రోడ్ షోగా వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీలకు పూలమాలలతో సన్మానిస్తూ,వేలాది బైక్ లు,ఆటోలతో ఘనంగా స్పాణ్యం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వగతం పలికారు. అనంతరం కల్లూరు చెన్నమ్మ సర్కిల్లో ఏర్పాటు చేసిన సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభలో సభనుద్దేశించి నేతలు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సామాజిక న్యాయం గురించి, ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి చూపుతున్న ప్రేమను,వారికి చేస్తున్న మంచిని వివరిస్తూ ప్రజాప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ నాయకునికి, కార్యకర్తకు పేరు పేరున శిరస్సువంచి ఎమ్మెల్యే కాటసాని నమస్కరించారు.






# స్కూల్ బస్ కిందపడి చిన్నారి మృతి

- డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని గుర్తింపు

**హైదాబాద్, జనవరి4(శ్రీచక్ర) :**

నగరంలో దారుణం చోటు చేసుకుంది. తండ్రితో కలిసి అన్నను స్కూల్ బస్ ఎక్కించేందుకు వచ్చిన చిన్నారి చెల్లెలు బస్ కింద పడి మృత్యువాత పడింది. అన్నను బస్ ఎక్కించాక తండ్రి వద్దకు పరుగెత్తుకు వచ్చేందుకు చత్నించగా బస్ కిందపడి చనిపోయింది. ఈ ఘటన పలువురుని కంటతడిపెట్టించింది. వివరాల్లోకి వెళ్తే.. హబ్సిగూడ రవీంద్రనగర్‌లో జాన్సన్ గ్రామర్ స్కూల్ బస్సు టైర్ కింద పడి రెండేళ్ల చిన్నారని మృతి చెందింది. బస్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడుపడంతో స్కిడ్ అయి.. బస్ టైర్ కింద పడి మృతి చెందిందని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అప్పటివరకు కండ్లముందే ముద్దు ముద్దు మాటలతో అల్లరి చేస్తూ ఆ కుటుంబంలో ఆనందాలు నింపిన చిన్నారి.. అంతలోనే విగతజీవిగా మారడంతో తల్లిందడ్రుల రోదనలు మిన్నంటాయి.

# వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

- బీసీలను నాయకులుగా చేసిన ఘనత ఎన్టీఆర్‌దే
- ఆ సంప్రదాయాన్ని టీడీపీ కొనసాగిస్తోంది
- ఎందరో నేతలను నాయకులగా తీర్చిదిద్దాం
- జయమో బీసీ సదస్సులో చంద్రబాబు పిలుపు

**అమరావతి, జనవరి4(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి లక్షల మంది బీసీలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత టిడిపిదేనని, ఎన్టీఆర్ వచ్చిన తరవాతనే బిసిలకు ప్రాధాన్యం మొదలయ్యిందని, దానిని తాను కొనసాగించానని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిసిలంతా కలసికట్టుగా తెలుగుదేశం అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. రాజకీయంగా వారికి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఇప్పుడు మనం మేల్కొక పోతే మళం÷-లీ మోసపోతామని హెచ్చరించారు. అవకాశం ఇచ్చినప్పుడే తన ప్రతిభ చూపిస్తారని, అవకాశం రాకపోతే ఎవరూ నాయకుడిగా మారలేరన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన 'జయహో బీసీ' సదస్సులో ఆయన మాట్లాడారు. జయహో బీసీ కోసం 40 రోజుల ప్రణాళిక రూపొందించామని, పేదల ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు. జయహో బీసీ లక్ష్యాలను లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో క్షేత్ర స్థాయికి తీసుకెళ్లేలా టీడీపీ ప్రణాళిక ఉంటుందని చంద్రబాబు తెలిపారు. గతంలో బీసీలకు టీడీపీ ఎంతో మేలు చేసిందన్నారు. లక్షలాది మందిని నాయకులుగా తీర్చిదిద్దిన చరిత్ర తెలుగుదేశం పార్టీది అన్నారు. వైసీపీ ప్రభుత్వం రాగానే 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాలను ముందుకు తెచ్చింది ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. 90 శాతం సబ్సిడీతో ఆధునిక పనిముట్లు అందించామన్నారు. నాలుగేళ్లలో బీసీలకు ఒక్క రూపాయి అయినా జగన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. కార్పొరేషన్లు పెట్టి నిధులు ఇవ్వకపోతే ఏంలాభం అని చంద్రబాబు నిలదీశారు. వందల కోట్లు విలువచేసే పరికరాలను గోదాముల్లో ఉంచింది వైసీపీ ప్రభుత్వం అని విమర్శించారు. స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్ 20 శాతం రిజర్వేషన్లు తెచ్చారని, బీసీలకు న్యాయం చేసిన పార్టీ టీడీపీ అని అన్నారు చంద్రబాబు.నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలంటే అవకాశం రావాలి.. అలా రాకపోతే ఎవరూ నాయకుడిగా మారలేరని చంద్రబాబు అన్నారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు కృషి చేశానన్నారు. ఆదాయం పెంచే మార్గాలను సూచించానని బాబు గుర్తు చేశారు.టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆదరణ కార్యక్రమంతో బీసీలను ఆదుకున్నామని చంద్రబాబు అన్నారు. 90 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు పరికరాలు అందజేశామని తెలిపారు. 125 కులాలకు ఆర్థికసాయం చేసిన పార్టీ టీడీపీ అన్నారు. కార్పొరేషన్ల ద్వారా రూ.3,500 కోట్లు ఖర్చు చేశామన్నారు. రూ.75 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన జగన్ నాలుగేళ్లలో బీసీలకు ఒక్క రూపాయి అయినా జగన్ ఇచ్చారా? అని బాబు ప్రశ్నించారు. కార్పొరేషన్లు పెట్టి నిధులు లేకపోతే లాభమేంటి? ఆయన ప్రశ్నించారు. రూ.వందల కోట్ల విలువ చేసే పరికరాలను వైసీపీ ప్రభుత్వం గోదాముల్లో ఉంచేసిందన్నారు. వాటిని తుప్పు పట్టేలా మార్చారు తప్ప పేదలకు ఇవ్వలేదని బాబు విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను రద్దు చేశారన్నారు. కనీసం బీసీ భవనాలను కూడా పూర్తిచేయలేకపోయారన్నారు. మూడు రాజధానులు కాదు.. రాష్ట్రానికి అమరావతి ఒకటే రాజధాని.. దాన్ని పూర్తి చేసి తీరుతామని బాబు అన్నారు. బీసీలకు ఏం చేశారని వైసీపీ నేతలు సాధికార యాత్ర చేపడుతున్నారని చంద్రబాబు నిలదీశారు. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగితేనే నిజమైన అభివృద్ధి అని చంద్రబాబు చెప్పారు. టీడీపీ హయాంలో బీసీలకు జరిగిన మంచి.. వైసీపీ పాలనలో బీసీలు ఏం కోల్పోయారన్న విషయాలను సదస్సు ద్వారా టీడీపీ తెలియజేస్తోందని తెలిపారు. గతంలో బీసీ చెంతకు వచ్చే ధైర్యం చేయకూడదనే బీసీ రక్షణ చట్టం పెట్టామని తెలిపారు. టీడీపీ పాలనలో బీసీలకు ఎంత మేలు జరిగిందో, వైసీపీ పాలనలో బీసీలు ఏం కోల్పోయారో జయహో బీసీ సదస్సు ద్వారా తెలియజేస్తున్నామని చెప్పారు. చెత్తపై కూడా సీఎం జగన్ పన్ను వేశారని విమర్శించారు. కరెంట్ ఛార్జీలు విచ్చలవిడిగా పెంచారని మండిపడ్డారు. బీసీల గురించి ప్రత్యేకంగా రూపొందించిన పాటను టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేశారు. ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీ బీసీల ఓట్లపై ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలోనే 'కదలిరా బీసీ సోదరా.. నీకు పసుపు జెండా అండ ఉందిరా' అంటూ ప్రత్యేక గీతాన్ని రూపొందించింది. చెమట చుక్కతోనే చరిత్రలెన్నో సృష్టించే బీసీలమంటూ సాగిన.. ఈ ప్రత్యేక గీతాన్ని సినీ గేయ రచయిత కరీముల్లా పాడారు. కాగా, పాట విడుదల సందర్భంగా పాటను రూపొందించిన కరీముల్లాను చంద్రబాబు అభినందించారు.

## జగన్ నిర్ణయాలతో టీడీపీ బెంబేలు

**విజయవాడ,జనవరి4(శ్రీచక్ర) :**

సీఎం జగన్ తీసుకుంటున్న నిర్ణయాలకు టీడీపీ బెంబేలెత్తిపోతుందని మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు తన కుల పత్రికలో పిచ్చిరాతలు రాయిస్తున్నాడంటూ మండిపడ్డారు. ఇంత కాలం బీసీలను బానిసలుగా చూసిన పెత్తందారులు టీడీపీ నాయకులేనంటూ మంత్రి దుయ్యబట్టారు. టీడీపీ ఒక మోసపూరిత పార్టీ అని, ఎన్టీఆర్‌ని గద్దె దించడంలో చంద్రబాబుకి సహకరించిన వారందరూ మోసాల్లో వాటాదారులేనని ఆరోపించారు. అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, అయ్యన్నపాత్రుడు, బండారు సత్యనారాయణ లాంటి వారు ముందు వరుసలో ఉంటారు. ప్రజాస్వామ్య వాదులు బాధపడే భాషను టీడీపీ నాయకులు వాడుతున్నారు.151 సీట్లతో ముఖ్యమంత్రి అయిన జగన్‌పై అచ్చెన్నాయుడు, బండారు సత్యనారాయణ వ్యాఖ్యలు ఎవరూ హర్షించరని మంత్రి మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సాధికార న్యాయానికి అర్థం చెప్పింది సీఎం జగన్. బలహీన వర్గాల ప్రజలను టీడీపీ నాయకులు బానిసలుగా చూశారు. పేదవాడిని పెత్తందారుల వద్దకు వెళ్లకుండా తలెత్తుకునేలా చేసింది సీఎం జగన్ మాత్రమే. గతంలో చంద్రబాబు పేదవాడి ఆరోగ్యం గురించి ఆలోచించిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.

# రాహుల్ సమక్షంలో కండువా కప్పిన ఖర్గే

- కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల
- కాంగ్రెస్ అతిపెద్ద సెక్యులర్ పార్టీ అన్న షర్మిల
- పార్టీ ఆదేశిస్తే..అండమాన్ వెళ్లమన్నా వెళతా
- తండ్రి వైఎస్ అడుగుజాడల్లో నడుస్తానని ప్రకటన
- రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే కోరిక

**న్యూఢిల్లీ, జనవరి4(శ్రీచక్ర) :**

ఎట్టకేలకు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఉదయం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీల సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. షర్మిల చేరికతో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు, పలువురు నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో షర్మిల చేరికతో గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలకు తెరబడింది.కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్‌లో వైఎస్సార్టీపీని విలీనం చేశామని షర్మిల అన్నారు. కాంగ్రెపార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నిబద్ధతో పనిచేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప నేత అని అన్నారు. ఆయన ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశ లూ శ్రమించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద సెక్యులర్ పార్టీ అని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ, అందరినీ కలుపుతూ పని చేస్తుందన్నారు. ఒక క్రిస్టియన్‌గా మణిపూర్‌లో చర్చిల కూల్చివేత తనను తీవ్రంగా బాధించిందన్నారు. సెక్యులర్ పార్టీ అధికారంలో లేకపోతే ఏం జరుగు తుందనడానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీపై నమ్మకాన్ని తనతో పాటు ప్రజలందరిలో పెంచిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశంతో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించి పోటీ చేయలేదని వెల్లడించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది తన తండ్రి వైఎస్సార్ ఆశయమని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. గతరాత్రి భర్త అనిల్‌తో కలిసి షర్మిల ఢిల్లీ చేరుకున్నారు. గురువారం ఉదయం షర్మిలతో పాటు ఏపీ కాంగ్రెస్ నేతలు, షర్మిల అనుచరులు ఏఐసీసీ కార్యాలయానికి వచ్చారు. ఇదిలావుంటే కాంగ్రెస్‌లో చేరిన షర్మిలకు ఆంధ్ర పీసీసీ పగ్గాలు అప్పగించేందుకే రాహుల్ మొగ్గ చూపుతున్నారు. ఇటీవల ఢిల్లీలో రాష్ట్ర నేతలతో జరిగిన సమావేశంలో.. ఆయన, మల్లికార్జున ఖర్గే ప్రత్యేకంగా షర్మిల ప్రస్తావన తీసుకొచ్చారు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు మాజీ ఎంపీలు తప్ప ఆమె రాకను అందరూ స్వాగతించారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తన అభిప్రాయాన్ని వెల్లడిస్తుండగా.. రాహుల్ జోక్యం చేసుకుని.. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనం కోసం కాంగ్రెస్ పార్టీలో పని చేస్తానని వైఎస్ షర్మిల తెలిపారు. తనకు ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో పని చేస్తానని ఈ సందర్భంగా షర్మిల స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉంది. దేశంలో అతి పెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్. అన్ని వర్గాలను ఏకం చేసిన ఘనత హస్తం పార్టీది. వైఎస్సార్టీపీని కాంగ్రెస్ లో విలీనం చేసినందుకు సంతోషంగా ఉంది. వైఎస్ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు. నేను వైఎస్ అడుగుజాడల్లో నడుస్తాను.' అని షర్మిల పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి కాంగ్రెస్ లో వైఎస్సార్టీపీ ఓ భాగమని, కార్యకర్తలు, నేతలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ లక్ష్యాల మేరకు పని చేస్తారని చెప్పారు. 'మణిపూర్ లో హింస చాలా బాధ కలిగించింది. ఈ పరిస్థితులు మారాలంటే దేశంలో సెక్యులర్ పార్టీ అధికారంలోకి రావాలి. వైఎస్ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసమే కష్టపడి పని చేశారు. మా నాన్న అడుగుజాడల్లోనే నేనూ నడుస్తాను. కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదనే తెలంగాణ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాం. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది మా నాన్న కల. అది నెరవేర్చడానికి మనస్ఫూర్తిగా పనిచేస్తాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అధిష్టానం ఆదేశిస్తే ఏపీలోనే కాదు అండమాన్ లో పని చేయడానికైనా సిద్ధం.' అంటూ షర్మిల వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిన నేపథ్యంలో ఆమెకు అప్పగించే బాధ్యతలపై ఆసక్తి నెలకొంది. ఏఐసీసీలో పదవి ఇస్తారా. లేదా ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగిస్తారా.? అనేది తెలియాల్సి ఉంది. అయితే, షర్మిలకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ పగ్గాలు అప్పగించేందుకు రాహుల్ మొగ్గ చూపుతున్నారని సమాచారం. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. దీంతో ఆమెకు ఏపీ పగ్గాలు అప్పగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఒకవేళ, అదే జరిగితే ఏపీలో అన్నాచెల్లెళ్ల మధ్య రాజకీయం మరింత ఆసక్తిగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అప్పట్లో, వైసీపీ తరఫున ఆమె పాదయాత్ర చేసి తన అన్న జగన్‌కు అండగా నిలిచారు. అనంతరం తెలంగాణలో పార్టీని స్థాపించి ఇప్పుడు కాంగ్రెస్ లో విలీనం చేశారు. ఈ క్రమంలో రాజకీయం ఎలాంటి మలుపులు తిరుగుతుందో అనేది అందరిలోనూ ఆసక్తిగా మారింది.

# బ్రెయిలీ లిపితో అంధుల జీవితాల్లో వెలుగులు

- లిపిని సద్వినియోగం చేసుకొంటే జీవితంలో ఉన్నత శిఖరాలు
- ఆత్మస్థైర్యంతో అడుగేసి అన్ని రంగాల్లోనూ ప్రతిభ చూపాలి
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ, జనవరి4(శ్రీచక్ర) :**

అంధుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న బ్రెయిలీ లిపిని సద్వినియోగం చేసుకొని.. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి సందర్భంగా గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు.. విభిన్న ప్రతిభావంతులు, అధికారులతో కలిసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి.. శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎలాంటి సౌకర్యాలూ లేని రోజుల్లో చేతి వేళ్లతో చుక్కలను స్పృశించడం ద్వారా చదవగలిగే లిపిని ఆవిష్కరించడం ద్వారా లూయిస్ బ్రెయిలీ మహా మనిషిగా నిలిచారని.. ఆ లిపిని ఉపయోగించుకొంటూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి నచ్చిన రంగంలో ఎదిగేందుకు కృషిచేయాలన్నారు. బాల్యంలో ప్రమాదవశాత్తు చూపు కోల్పోయినా ధైర్యంతో ముందడుగు వేసి సరళమైన లిపిని లూయిస్ బ్రెయిలీ ఆవిష్కరించారన్నారు. చూపు లేదని కలత చెందకుండా బ్రెయిలీ చూపిన మార్గంలో నడిచి తామెవరకీ తక్కువ కాదని నిరూపిస్తూ ఎదిగినప్పుడే బ్రెయిలీకి నిజమైన నివాళులు ర్పించినవారమవుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించి చేయూతనందిస్తోందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని బాగా చదువుకునేందుకు అవసరమైన స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు వంటివి అందిస్తున్నట్లు తెలిపారు. 1995 దివ్యాంగుల చట్టాన్ని సవరిస్తూ 2016లో దివ్యాంగుల హక్కుల కొత్త చట్టానికి రూపకల్పన చేసి కొత్తగా మార్గదర్శకాలు, నిబంధనలు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ చట్టం మేరకు జిల్లాస్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన విభిన్నప్రతిభావంతుల సంక్షేమం, అర్జీల పరిష్కారానికి ఒక కొత్త కమిటీ ఏర్పాటైందని.. ఈ కమిటీ ద్వారా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతుల గ్రీవెన్స్ రిడ్రెసల్ కోసం అధికారిని నియమించినట్లు కలెక్టర్ డిల్లీరావు వివరించారు.కార్యక్రమం సందర్భంగా సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్)లో భాగంగా విభిన్న ప్రతిభావంతులకు ఓటు ప్రాధాన్యం, ఓటు నమోదు, వివిధ ఫారాలు తదితరాలపై అధికారులు అవగాహన కలిగించారు. 40 శాతం, అంతకంటే అధిక వైకల్యం ఉన్నవారికి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) హోం ఓటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తోందని.. ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. తమ గ్రామ, వార్డు సచివాలయ పరిధిలోని బీఎల్‌వోను సంప్రదించి ఫారం-8 ద్వారా పీడబ్ల్యూడీ మార్కింగ్ చేయించుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.కామరాజు, ఎన్‌ఎఫ్‌బీ ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ హసీమ్, విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంఎ÷-లాయీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గారావు, న్యూ లైఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, యువజన సంక్షేమ అధికారి శ్రీనివాస్, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆంధప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహకార సంస్థ ఛైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఏ.కుమార్ రాజా.. నూతన సంవత్సర కేలండర్‌ను, డైరీని ఆవిష్కరించారు.

# వ్యతిరేక పార్టీలో ఎవరు చేరినా విపక్షమే

- వారిని విపక్షనేతగానే చూస్తాం...నిలదీస్తాం
- షర్మిల కాంగ్రెస్‌లో చేఇకపై పెద్దిరెడ్డి వ్యాఖ్య

**చిత్తూరు, జనవరి4(శ్రీచక్ర) :**

కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఉన్నా.. జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా తాము ప్రతిపక్షంగానే చూస్తామని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినంత మాత్రాన రాజకీయాల్లో తమ కాళ్లు తామే నరుక్కుంటామా? అని ప్రశ్నించారు. ఆమె కాంగ్రెస్‌లో చేరడంతోనే తమకు వ్యతిరేక పార్టీలో ఉన్నటుగానే గుర్తిస్తామని అన్నారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఏపీ మంత్రి పెద్దిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుటుంబాలను చీల్చి రాజకీయాలు చేసే నైజం సోనియాగాంధీది, చంద్రబాబుదన్నారు. అందుకే ఆనాడు ఇద్దరూ కలిసి జగన్‌ను జైలుకు పంపించారు. కుటుంబాల్ని కాదు మనుషులను చీల్చి రాజకీయాలు చేసిన ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. రాజకీయాల్లో ఎన్నో మార్పులు చేర్పులు జరుగుతూ ఉంటాయి. పద్ధతి ప్రకారం రాజకీయాలు నడిపిన వ్యక్తులం. ఆ పద్ధతి ప్రకారమే జగన్‌తోనే ఉంటాం. మంచి జరిగినా.. చెడు జరిగినా జగన్ వెంట ఉంటాం. జగనే మా నాయకుడు ఆయనతోనే కలిసి పని చేస్తాం. తిరిగి జగన్ సీఎం అధికారంలోకి వచ్చేందుకు తామంతా కృషి చేస్తాం అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని పెద్ది రెడ్డి అన్నారు. రెచ్చగొట్టే విధంగా ఆయన మాట్లాడడం మంచిది కాదన్నారు. ఒక జడ్పీటీసీగా ఓడిపోయిన ఆయన్ని ఎమ్మెల్యేగా ఎలా చేశామన్నది గుర్తించాలని పెద్దిరెడ్డి అన్నారు.

## ఢిల్లీ వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి..

**హైదాబాద్, జనవరి4(శ్రీచక్ర) :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. చీఫ్ సెక్రటరీ సహా ముఖ్యమైన కొందరు అధికారులను వెంటబెట్టుకుని వెళ్లడంతో ఆయన ఢిల్లీ పర్యటనపై ఆసక్తి నెలకొంది. ముఖ్యమంత్రి వెంట వెళ్లిన అధికారుల బృందంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డీజీపి రవిగుప్తా తదితరులు ఉన్నారు. రేవంత్ ఈనెల 14న దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. ఈలోగా కొన్ని నామినేటెడ్ పదవులను భర్తీ చేయనున్నట్లు సమాచారం. ఎవరికి పదవులు ఇవ్వాలనే విషయాన్ని అధిష్ఠానంతో ఆయన చర్చించ నున్నారు. గురువారం ఢిల్లీలో జరిగే ఏఐసిసి సమావేశంలోనూ ఆయన పాల్గొంటారు. పార్లమెంటు ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. అన్ని రాష్ట్రాల పిసిసి అధ్యక్షులు, సిఎల్పీ నాయకులు కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు. రాహుల్ గాంధీ త్వరలో చేపట్టబోయే భారత న్యాయ యాత్రపై కూడా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

# ఉదయ్ కుమార్ మానవత్వంతో మహిళకు రక్తదానం

**ప్రొద్దుటూరు, జనవరి 4(శ్రీచక్ర) :**

పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు మైదుకూరు మండలం ఉస్తవరం గ్రామానికి చెందిన నాగమ్మ అనే మహిళ రక్త హీనతతో బాధపడుతున్నట్లు అక్కడి డాక్టర్‌ను సంప్రదించగా రోగికి బి పాజిటివ్ రక్తం అవసరమని సూచించగా ఆమె బంధువులు పట్టణంలోని ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణను సంప్రదించగా ఆయన ఓ దినపత్రిక నందు పాత్రికేయుడుగా విధులు నిర్వహిస్తున్న టంగుటూరు ఉదయ్ కుమార్ ద్వారా గురువారం రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు సత్య నారాయణ మాట్లాడుతూ తాను అడిగిన వెంటనే రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన పాత్రికేయ మిత్రుడు ఉదయ్ కుమార్ కి ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ తరుపున అలాగే రోగి బంధువుల తరుపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.



# మహిళా సాధికారత వైసీపీతోనే సాధ్యం





**పెద్దకడబూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో మహిళా సాధికారత వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యమని వైకాపా రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి అన్నారు. గురువారం పెద్దకడబూరులో సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డితోపాటు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి చౌడేశ్వరిదేవి , లక్ష్మీపేట కాలనీల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు. టిడిపి నేతలు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో మరోమారు మోసం చేసేందుకు మీ ముందుకు వస్తారని, వారి మాయ మాటలు నమ్మొద్దన్నారు. వైసీపీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే 2024 ఎన్నికల్లో జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘురామ్, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, నాయకులు గజేంద్రరెడ్డి, విజయేంద్రరెడ్డి, జాము మూకన్న, పూజారి ఈరన్న, నరవ రాజశేఖర్ రెడ్డి, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, ముక్కరన్న, కోస్గి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్లప్ప, దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, బ్రహ్మయ్య, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఎంపీడీఓ ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్, పశువైద్యాధికారి దినకర్, ఏఈలు మల్లయ్య, వేణుగోపాల్, సాయికుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# శ్రీకాళికాదేవిని దర్శించుకున్న టిడిపి నేతలు



**పెద్దకడబూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కాళికాదేవిని గురువారం టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి దర్శించుకొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పెద్దలు విశ్వబ్రాహ్మణ కేశవాచారి, నరసింహాచారి పూలమాలలతో సన్మానించి కాళికాదేవి అమ్మవారి ఆశీస్సులతో, ఆయురారోగ్య ఐశ్వార్యాలతో మరిన్ని పదవులు పొందాలని కోరారు. విశ్వబ్రాహ్మణులకు అన్ని విధాలా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని రమాకాంతరెడ్డి వారికి హామీ ఇచ్చారు.

# పులికనుమ ప్రాజెక్టు ద్వారా రబీ పంటలకు సాగునీరు అందించాలి




**పెద్దకడబూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

పులికనుమ ప్రాజెక్టు ద్వారా ఎల్లెల్సీకి ఫిబ్రవరి ఆఖరి వరకు రబీ పంటలకు సాగునీరు అందించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదోని ప్రధాన రహదారిలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల మూలంగా పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో పంటలు దెబ్బతిని రైతులు అపారంగా నష్టపోయారని గుర్తు చేశారు. గోరి చుట్టుపై రోకటి పోటు అన్న చందంగా వర్షాభావ పరిస్థితులతో నష్టపోయిన రైతులకు ఎల్లెల్సీ కాలువకు సాగునీరు బంద్ చేయడం ఇబ్బందిగా మారిందన్నారు. రైతులు రబీలో సాగు చేసిన పంటలకు పులికనుమ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించి ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతు, ఓబులేష్, బాబు, రామాంజనేయులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# తెదేపా ప్రభుత్వంలోనే కార్మిక వర్గానికి న్యాయం జరుగుతుంది

- కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్



**కర్నూలు, జనవరి 4(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు సరైన న్యాయం జరుగుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. గురువారం నగరంలోని మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో టి.ఎన్.టి.యూసి ఆధ్వర్యంలో టెక్కలి నుండి కుప్పం వరకు చేపట్టేబోయే కార్మిక చైతన్య బస్సు యాత్రకు సంబంధించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ఈ ప్రభుత్వంలో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వివరించడం కోసం ఈ కార్మిక చైతన్య బస్సు యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. దీంతో పాటు 2024లో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమలు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క కార్మికుడికి తెలియజేయడం జరుగుతుందన్నారు. యువగళం పాదయాత్ర సమయంలో లోకేశ్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను కలిసి వారి ఇబ్బందులు తెలుసుకున్నారన్నారు. ఈ బస్సు యాత్ర ద్వారా కార్మికులకు ఆయన ఇచ్చిన హామీలను గుర్తి చేసి వారిలో మనోధైర్యం నింపడం జరుగుతుందన్నారు. ఈ నెల 6వ తేదీన రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు యాత్ర ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం టి.ఎన్.టి.యూ.సి గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియూసీ పార్లమెంటు అధ్యక్షుడు నరసింహులు, కర్నూలు సిటీ ప్రెసిడెంట్ పాల్‌రాజ్, నేతలు ప్రభాకర్, దశరథరామనాయుడు, చెన్నకేశవులు, పుల్లయ్య, రమణారావు, రమణ, రామకృష్ణ, షాషా, హుశేన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన యువత



**కర్నూలు, జనవరి 4(శ్రీచక్ర):**

కర్నూలు నగరంలోని 13వ వార్డు బంగారుపేట ప్రాంతానికి చెందిన యువకులు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం ఆ పార్టీ నాయకులు శ్రీనివాస రెడ్డి, సురేష్‌ల ఆధ్వర్వంలో చరణ్, భరత్ టీంలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలని ఆలోచన ఉన్న తనతో పాటు మంచి నాయకుడిని ఎన్నుకోవాలనుకుంటున్న ప్రజలకు ఈ 2024 ఎన్నికల సంవత్సరం ఎంతో కీలకమైందన్నారు. తనకు మద్దతిచ్చి యువకులు ఎంతో మంచి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. కర్నూలు అభివృద్ధి కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి ఓట్లు అడిగేవారు ప్రజలకు ఏం సేవ చేశారో చెప్పాలన్నారు. తన తండ్రి చేసిన అభివృద్ధి గురించి చెబుతూ తాను ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతున్నానని భరత్ తెలిపారు. ప్రజలకు సేవ చేయాలి, కర్నూలును అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతోనే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. తాను గెలిచిన తర్వాత కర్నూలుకు పరిశ్రమలు తెచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తానన్నారు. కర్నూలు జిల్లా మొత్తం అభివృద్ధి చెందేలా తాను పనిచేస్తానని ఆయన చెప్పారు. ప్రజలందరిలో యువత చైతన్యం తీసుకురావాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో వినయ్, చరణ్, భరత్, జయ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో అందరికీ టీడీపీ భరోసా

- టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి



**పెద్దకడబూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజలకు చంద్రబాబు భరోసా కల్పిస్తారని మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ తిక్కారెడ్డి స్పష్టం చేశారు. గురువారం పెద్దకడబూరు మండలంలోని రాగిమాన్ దొడ్డిలో టీడీపీ నాయకులు వెంకటరెడ్డి, రాముడు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డితోపాటు టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, మంత్రాలయం లీగల్ సెల్ తాలూకా అధ్యక్షులు బాబురావు, టీడీపీ నాయకులు రాఘవేంద్రస్వామి, హనుమేశప్ప ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ ఆరు గ్యారెంటీ పథకాలు గురించి వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి ద్వారా మహిళలకు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతి స్త్రీకి నెలకు రూ. 1500, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. అన్నదాత కింద రైతులకు సహాయం, యువగళం కింద నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి సురక్షిత మంచి నీరు అందిస్తామని తెలిపారు. పేదలను సంపన్నులను చేసే రెట్టింపు ఆదాయం కల్పిస్తామన్నారు. 2024 ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబును మంత్రాలయం ఎమ్మెల్యేగా తిక్కారెడ్డిని దీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మీసేవ ఆంజనేయులు, నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సోమన్న, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**పెద్దకడబూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

యుటిఎఫ్ డైరీ మరియు 2024 క్యాలెండర్ ను పెద్దకడబూరు ఎమ్మార్సీలో గురువారం మండల విద్యాధికారులు సువర్ణల సునియం, రామ్మూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎంఈఓలు ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు కౌలన్న, లింగన్న, రాఘవేంద్ర, ప్రశాంత్ భూపాల్, శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకటవ తారీఖున జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ, డీఏ, పీఎఫ్, ఏపీజీఎల్ఐ తదితర బకాయిలులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, శేఖన్న, శంకర్ నాయక్, రాజేష్, మల్లికార్జున, అశోక్, బసవరాజు, నాగేష్, విక్టోరియమ్మ, సువర్ణ జోషి, సునీత, చంద్రకళ, సుశీల, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డా.రామాంజులరెడ్డి

**కడప, జనవరి4(శ్రీచక్ర) :**

రామస్ శ్రీకర హాస్పటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన క్యాలెండర్ ను శ్రీకర హాస్పటల్ అధినేత ఊపిరితిత్తుల వైద్యులు డా : రామాంజుల రెడ్డి ఆవిష్కరించారు. రామస్ శ్రీకర హాస్పిటల్లో గురువారము నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడంతో సిబ్బంది డాక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెంది సంతోషంగా గడపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ డీసీఎన్ బాబు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వం పేదల గురించి ఆలోచించే ప్రభుత్వం

● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



ప్రొద్దుటూరు, జనవరి 4 (శ్రీచక్ర) :

వైసీపీ ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన 3000 రూపాయలకు పెంచిన ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదలకు మేలు చేయడమే తమ పార్టీ ధ్యేయమన్నారు. పెంచిన ఫించన్ల వలన లబ్ధిదారులకు ఆసరా మరింత రెట్టింపు అవుతుందని, వృద్ధులకు చిన్నా చితకా ఖర్చులకు, వైద్య అవసరాలకు, వితంతువుల, దివ్యాంగుల జీవనానికి కొంతమేర సహాయపడుతుందని వివరించారు. రానున్న కాలంలో ఈ ఫించన్లు 5000 వరకు పెంచాలని ఆకాంక్షించారు. నిష్పక్షపాతముగా, లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే పార్టీ వైసీపీ నే అన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు పెంచిన ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు నూక నాగేంద్ర, కమాల్ బాషా, వరికూటి ఓబుల్ రెడ్డి, కో ఆప్షన్ మల్లికార్జున యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు మహిళ నాయకురాలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి



చింతకొమ్మదిన్నె, జనవరి4(శ్రీచక్ర) :

ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన పింఛన్దారులకు 2000 రూపాయల నుంచి పెంచుకుంటూ మూడు వేల రూపాయల వరకు పింఛన్ అందిస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకున్నారని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, సీకే దీన్నే జెడ్పిటిసి పి నరేన్ రామానుజుల రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో పెంచిన పింఛన్ల పంపిణీ తో పాటు, నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛను 3000 రూపాయలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు నూతన పెన్షన్లు కావాలి అంటే, ఎవరైనా చనిపోవాలి లేదా, జన్మభూమి కమిటీల సిఫారసు ఉండాలి అనేవారు. ప్రస్తుతం అర్హత ఉంటే చాలు వాలంటీర్లు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ఇంటి వద్దకే వచ్చి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీలు నాగరాజు, నారాయణ రెడ్డి, మునయ్య, సర్పంచులు వద్దిరెడ్డి సురేంద్రరెడ్డి, స్వాతి, సుబ్బరాయుడు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, ఎంపీడీవో రవికుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..!



ప్రొద్దుటూరు, జనవరి 4 (శ్రీచక్ర) :

అంగన్వాడి ఆయా వర్కర్ల సమ్మె 24వ రోజుకు చేరుకున్న సందర్భంగా గురువారం చాపాడు తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న ధర్నాకు మద్దతుగా మద్యాహ్నం సమయంలో ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.అంగన్ వాడీల సమస్యను ప్రభుత్వం ఆర్థికకోణంలో కాకుండా మానవతా దృక్పదంతో చూడాలన్నారు. కనీసవేతనం 26 వేల రూపాయలను చెల్లించాలన్నారు. పదవీవిరమణ ప్రయోజనాలను కల్పించాలని,పని ఒత్తిడి తగ్గించాలన్నారు. అంగన్ వాడీల సమ్మెకు ఎపిటిఎఫ్ మద్దతు తెలియచేస్తుందన్నారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యోవరకు సమ్మెను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సుజాత,జాన్సీ, అరుణకుమారి, ఛాయా, రాధా, విజయ తదితరులు పాల్గొన్నారు.

## రూ 2.70 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..!

ప్రొద్దుటూరు, జనవరి 4 (శ్రీచక్ర) :



మండలంలోని విశ్వనాధపురం గ్రామానికి చెందిన భూమిరెడ్డి లక్ష్మీ దేవికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రెండు లక్షల డెబ్బై వేల రూపాయల చెక్కును ఆమె భర్త నారాయణరెడ్డి కి మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి అందజేశారు. గురువారం ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి స్వగృహంలో ఆ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని సిఎం జగన్ ఆదుకోవడం హర్షణీయమన్నారు. అడిగిన తక్షణమే స్పందించి ఆయన నిధులు విడుదల చేయడం జరుగుతోందని ఆయన అన్నారు. ఆయనకు మనం ఎంతో రుణపడి ఉన్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వైసీపీ నమ్మి మరమారు ఓటు వేయరాదు

● మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, జనవరి 4 (శ్రీచక్ర) :

రాజధానిని అతలాకుతలం చేసిన మూర?పు ముఖ్యమంత్రి జగన్ అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 48వరోజు గురువారం మునిసిపాలిటీ పరిధిలోని 32వవార్డు వసంతపేట, ఊటుకూరు వీరయ్య స్కూల్ వీధి, మిట్టమడి వీధులలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, నాయకులు బద్వేలి రవీంద్రారెడ్డి, రవిశంకర్రెడ్డి, రాజేంద్రనాథ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రఘునాథరెడ్డి, చిన్నారెడ్డి, నందం రామయ్య, మార్తల శ్రీనివాసులరెడ్డి, పొలంకి రాజారాం, ఆర్యభట్ట మధు, తల్లం బాలాజీ, వీరారెడ్డి, మహేశ్వరరెడ్డి, సుబ్బారావు, విశ్వనాథ్, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, పాములేటి, నరసింహులు, యర్రన్న, సోమా బాలయ్య, తలారి పుల్లయ్య, టప్పామహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలం సమ్మె కొనసాగటానికి ప్రభుత్వానిదే బాధ్యత



ప్రొద్దుటూరు, జనవరి 4 (శ్రీచక్ర) :

దీర్ఘకాలం సమ్మె కొనసాగటానికి ప్రభుత్వానిదే బాధ్యత అని ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయ్ కుమార్ తెలిపారు. గురువారం 9వ రోజు సమ్మెలో భాగంగా మున్సిపల్ ఆఫీస్ వద్ద పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు. మున్సిపల్ ఉద్యోగ- కార్మికులకు ముఖ్య మంత్రివర్యులు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 9వ రోజులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంత్రుల బృందంతో జరిగిన చర్చలు విఫలమైనందున జగనన్న కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మోన్, పట్టణ అధ్యక్షులు చంటి, కోశాధికారి రాఘవ, సహాయ కార్యదర్శులు వై.మోహన్, ఉపాధ్యక్షులు గుర్రమ్మ, రమాదేవి, ప్రమిళమ్మ, నీతమ్మ, అన్నపూర్ణ, శాంతి, జాకోబు, ఓబయ్య, లంక రవి, కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాఘవరెడ్డిపై నిరాధార ఆరోపణలు సరికాదు

● మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, జనవరి 4 (శ్రీచక్ర) :

తన సోదరుడు, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డిపై నిరాధార ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి సరికాదని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మండిపడ్డారు.గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గతంలో కామనూరు గ్రామంలో అక్రమంగా ఇసుక అమ్ముతున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తమ్ముడు రాఘవరెడ్డి పై ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే రాచమల్లు నిరూపించగలరా అని ప్రశ్నించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా పలు దేవాలయాలకు, ఆసుపత్రి, పాఠశాల అభివృద్ధికి నిధులు ఉపయోగించి ప్రజలకు సేవ చేశామని ఆయన తెలిపారు. గ్రామ కమిటీ అభివృద్ధిలలో తన తమ్ముడు రాఘవరెడ్డి ఒక పైసా నిధులు కూడా దుర్వినియోగం చేయలేదని అలాంటి వ్యక్తిని చులకనగా మాట్లాడడం తగదని వరద హెచ్చరించారు. గ్రామాభివృద్ధి కమిటీలో ఇసుక ద్వారా వచ్చిన నిధులు గ్రామాభివృద్ధికి వినియోగించామని ఆయన తేటతెల్లం చేశారు. ఇకపై తనపై గాని, తమ కుటుంబంపై గానీ తన నాయకులపై, కార్యకర్తలను గాని దుర్భాషలు అడిగితే సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.

## రాబోయే ఎన్నికల్లో టిడిపి నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు



● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 4 (శ్రీచక్ర) :

రానున్న ఎన్నికలలో ప్రజలు నిజాయితీ వైపు నిలవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టిడిపి నాయకులు, ప్రతిపక్షాలు తాము అభివృద్ధి చేయడం లేదని విష ప్రచారం చేస్తున్నాయని, ఈ ప్రచారాన్ని ప్రజలు నమ్మరాదని వివరించారు. తమ ప్రభుత్వం పేదల పక్షపాతి అని విద్య, వైద్యం, ఆరోగ్యం కోసం ఈ ప్రభుత్వం అధికంగా ఖర్చు చేస్తోందని తెలిపారు. వారు అబద్ధాన్ని నమ్ముకుంటే, వైసీపీ మాత్రం తాము చేసిన సేవనే నమ్ముకుందని వివరించారు. రానున్న ఎన్నికలలో ప్రజలు టిడిపికి గుణపాఠం చెప్పి, వైసీపీకి మరోసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.

## సంజీవని హాస్పిటల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రొద్దుటూరు, జనవరి 4 (శ్రీచక్ర) :



శ్రీ సంజీవిని ఫిజియో థెరపీ ఆర్థో అండ్ న్యూరో రిహాబిటేషన్ హాస్పిటల్ క్యాలెండర్‌ను డాక్టర్ సర్వేశ్ ఆహ్వాన మేరకు రాష్ట్ర బీసీ నాయకులు మరి యు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఫిజియో థెరపీ హాస్పిటల్‌లో నూతన క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంజగల్లా వెంకటరమణ, బంగి శివప్రసాద్, ఈశ్వర్ రెడ్డి, ఎస్ నాథ్ రెడ్డి, గంగాధర్ యాదవ్, భాష ,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలపై ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి

కడప సిటీ, జనవరి 4 (శ్రీచక్ర) :

అంగన్వాడీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కొనసాగిన చరిత్ర లేదని అంగన్వాడీలపై ప్రభుత్వ మొండి వైఖరి వీడాలని డివైఎఫ్ఐ కడప నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు హెచ్చరించారు. రూరల్‌లో 24వ రోజు డివైఎఫ్ఐ కడప నగర కార్యదర్శి డి.ఎం. ఓబులేసు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం 26000 వేల రూపాయలు ఇవ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం 24 రోజులుగా సమ్మె చేస్తున్నామని ప్రభుత్వం మాత్రం సమ్మెను ఏవిధంగానైనా విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించడం శోచనీయమన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతూనే మరోవైపు అన్ని సమస్యలు పరిష్కరించాం అయినా సమ్మె చేస్తున్నారని అంగన్వాడీలపై తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు.24 రోజులుగా కుటుంబాలకు దూరమై రోడ్ల మీదకు వచ్చారని పండుగలు, పబ్బాలు కూడా పస్తులతో గడిచి పోతున్నాయని, సంతోషాలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.అయినా ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా వెనకడుగు వేసేది లేదని ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకొని హక్కులు సాధించుకుంటామని అంగన్వాడీల సత్తా చాటుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకురాలు నాగలక్ష్మి, సావిత్రి, మంగోలి తదితరులు పాల్గొన్నారు.



# మడమ తిప్పని నేత సీఎం జగన్





- అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు
- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

**భీమవరం, జనవరి 4 (శ్రీచక్ర) :**

ఏ కార్యము తలపెట్టిన శాశ్వతమైన ఆలోచనలతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు మండలం పరిధిలో రూ: 2,750 నుండి రూ: 3,000 పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని గురువారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. మొగల్తూరు పెనుమత్స రంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమమునకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కొత్తగా అర్హులైన 221 మంది పెన్షన్ దారులకు రూ: 3,000 చొప్పున నగదును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పని మడమ తిప్పని నేతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శాశ్వతమైన ఆలోచనలతో పరిపాలన చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారికి పెన్షన్లు అందజేస్తూ రుణమాఫీ, అమ్మవడి, చేయూత ,మత్స్యకార భరోసా, ఆటో, కాపు నేస్తం, విద్యా దీవెన, వసతి దీవిన, సున్నా వడ్డీ వంటి పథకాలను అన్న మాట ప్రకారం టైముకు నేరుగా లబ్ధిదారులు ఖాతాల్లో వేయటం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా.గతలో 39 లక్షల మంది కి 4 వందల కోట్లు పెన్షన్లు ఇచ్చేవారని ఈ ప్రభుత్వం వచ్చాక 65 సంవత్సరములు నుండి 60 సంవత్సరములకు తగ్గించి 64 లక్షల మందికి రెండు వేల కోట్లు పెన్షన్లు అందిస్తున్నామని అలాగే కులవృత్తులు చేసుకునే వారికి 55 సంవత్సరములకే పెన్షన్ ఇస్తున్నామని ఆయన అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో 70 వేల మంది కుటుంబలు ఉండగా 17, 800 మందికి పెన్షన్లు ఇచ్చే వారిని మన ప్రభుత్వంలో పదివేలు పెన్షన్లు పెంచి 28,800వేల మందికి అందిస్తున్నామని ఆయన అన్నారు. అవ్వ తాతలు బయటకు వెళ్ళకుండా ఒకటవ తేదీ తెల్లవారుజామునే పువ్వుల్లో పెట్టి పెన్షన్ అందిస్తున్నామని వారి ముఖములలో ఆనందాన్ని చూస్తున్నామని ఆయన అన్నారు. పేద ప్రజలకు ఏది అవసరమో తెలుసుకుని విద్య, వైద్యానికి పెద్ద పీట వేసినిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీలో చేర్చిన 3,200 జబ్బులకు ప్రభుత్వమే ఉచితంగా వైద్యము అందిస్తుందన్నారు. చదువులకు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తూ మెనూ ప్రకారం గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారమును పిల్లలకు అందిస్తుందని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో 20వేల ఎకరాల పట్టా భూములను జిరాయితీ భూములుగా మార్చి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలని ఈ ప్రభుత్వం శాశ్వతమైన ఆలోచనలతో పాలనలో సమూలమైన మార్పులను తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు.గత ప్రభుత్వాలకి ఈ ప్రభుత్వానికి మార్పును గమనించాలని ఆయన కోరారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మీరందరూ మారో సారి ఆశీర్వదించాలని మరిన్ని కార్యక్రమాలు చేయుటకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమని బాపూజీ, వైస్ ఎంపీపీలు కవురు సీతామాలక్ష్మి, కైలా సుబ్బారావు, గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ కొల్లా బత్తుల రవి,ప్రజా ప్రతినిధులు కర్రీ ఏసుబాబు, మోటుపల్లి రాం భాస్కరరావు, తిరుమని విజయలక్ష్మి, రేవునారాయణమూర్తి, అల్లూరి రంగరాజు, తోటకూరి శివాజీ రాజు,పోతులరమేష్ ,లింగంవాసుబాబు,కవురుఆదినారాయణ, తణుకుల వాసు ,బర్రి సీతారామరాజు, మల్లాడి రాజు, బందెల ఎలీషా, బాల నాగమల్లేశ్వరరావు,బర్రె వెంకన్న ,వేగి రాజశేఖర్, రాగి శెట్టి ఏసు, సాధనాల నాగరాజు, కడలి ఏసుబాబు ఎంపిడిఓ బాబ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిహారం విలువ తెలిపిన తర్వాతే సంతకాలు సేకరణ

- శ్రీచక్ర కథనానికి స్పందన
- ఖాళీ పత్రాలలో సంతకాల సేకరణపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వైసిపి నాయకులు
- సంతకాలు నిలుపుదలపై పోలవరం నిర్వాసితులు హర్షం





**చింతూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

గురువారం శ్రీచక్రలో ప్రచురితమైన 'ఇదేం బాగోతం' కథనానికి చింతూరు వైసిపి నాయకులు స్పందించారు.చింతూరులోని పోలవరం నిర్వాసితుల గృహ నిర్మాణాల విలువ,అంచన ప్రక్రియ పూర్తి అసంబద్ధంగా,అశాస్త్రీయంగా జరిగిందని అలాగే పరిహారం విలువ తెలపకుండా ఫామ్ సి, అవార్డు విచారణ నివేదిక,భూమి అప్పగింత ఖాళీ పత్రాల పై పోలవరం భూసేకరణ అధికారులు నిర్వాసితుల నుండి సంతకాలు చేయించుకుంటున్నారని మండల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులతో మాట్లాడి ఖాళీ పత్రాలలో నిర్వాసితుల సంతకాలు సేకరించవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని వైసిపి నాయకులు తెలిపారు.అలాగే చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్యను మండల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం ఐటీడీఏ కార్యాలయంలో కలిసి పోలవరం గ్రామసభలో జరుగుతున్న సంతకాల సేకరణ పై ఫిర్యాదు చేశారు.దీంతో పిఓ కావూరి చైతన్య పోలవరం భూసేకరణ అధికారులను పిలిపించి బుధవారం గ్రామసభలో పోలవరం నిర్వాసితులు సంతకాలు చేసి ఇచ్చిన పత్రాలను తిరిగి వారికి ఇచ్చేయాలని అధికారులకు పీవో కావూరి చైతన్య ఆదేశించారు.దీంతో గురువారం జరిగిన గ్రామసభలో పోలవరం నిర్వాసితులు సంతకాలు చేసి ఇచ్చిన పత్రాలను నిర్వాసితులకు తిరిగి ఇచ్చేయడం జరిగింది.ఖాళీ పత్రాలపై సంతకాలు చేసి తప్పు చేశామని,పత్రికలో కథనం రాసి తమ పత్రాలను వెనక్కి వచ్చేలా చేసిన శ్రీచక్ర విలేకరిని పలువురు పోలవరం నిర్వాసితులు అభినందించారు.మండల వైసీపీ నాయకులు వై.రామలింగారెడ్డి, జడ్పిటిసి చిచ్చడి.మురళి,చింతూరు సర్పంచ్ కారం.కన్నారావు,కోట్ల.కృష్ణ లు జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పిఓ లతో మాట్లాడి తమకు అండగా నిలబడి,తమ పత్రాలను తమకు వచ్చేలా చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని పోలవరం నిర్వాసితులు హర్షం వ్యక్తం చేసారు.

## ఘనంగా గ్రంధి వెంకటేశ్వరరావు (జివిఆర్) ద్వితీయ వర్ధంతి





**భీమవరం, జనవరి 4 (శ్రీచక్ర) :**

మున్సిపల్ మాజీ చైర్మన్, దివంగత ప్రజా నాయకుడు గ్రంధి వెంకటేశ్వరరావు (జివిఆర్) ద్వితీయ వర్ధంతి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జివిఆర్ విగ్రహానికి ఆయన తనయుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పూలమాలలువేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు తిరుమాని ఏడుకొండలు,తోట భోగయ్య, కోడే యుగంధర్, గూడూరి ఉమాబాల తదితరులు మాట్లాడుతూ జివిఆర్ భీమవరం మున్సిపల్ చైర్మన్ గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ముక్కు సూటిగా మాట్లాడుతూ ప్రజల చేత ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్న జివిఆర్ రాజకీయంగా ఎంతో మందికి ఆదర్శంగా నిలవడంతో పాటుగా, అనేకమందికి రాజకీయ బిక్ష పెట్టారని అని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఎంతో చురుకుగా వ్యవహరించి నిత్యం ప్రజల సంక్షేమ కోసం పాటుపడ్డ జివిఆర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ అభివృద్ధి కారకుడుగా ప్రజల మధ్యనే ఉన్నారని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, నందమూరి ఆంజనేయులు, నల్లం రాంబాబు, ముద్దల కరుణ్ కుమార్, పాలవెల్లి మంగ, వేండ్ర విజయదుర్గ, కానుబోయిన వెంకటరమణ, మాదిరెడ్డి శ్రీనివాస్, అల్లూరి నాగవల్లి, కందికట్ల ఎడ్వర్డ్,చెల్లంకి గిరి, చెల్లబోయిన సూర్య ప్రకాష్ , గుంటి ప్రభు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ములుగుర్తి సుధీర్ ఆధ్వర్యంలో 100 మంది పేద వృద్ధులకు, వికలాంగులకు ఐదు కేజీల చొప్పున బియ్యం పంపిణీ



**భీమవరం, జనవరి 4 (శ్రీచక్ర) :**

భీమవరం, 36 వ వార్డులో, అనా కోడేరు కాలువ గట్టు వద్ద, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ స్వర్గీయ ములుగుర్తి వెంకటరామయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు ములుగుర్తి సుధీర్ ఆధ్వర్యంలో 100 మంది పేద వృద్ధులకు, వికలాంగులకు ఐదు కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పంపిణీ ప్రారంభించి మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆస్తులు పంచుకున్న వారు నిజమైన వారసులు కారని, వారి ఆశయాలు పంచుకున్న వారు నిజమైన వారసులని, సుధీర్ తన తండ్రి ములుగుర్తి వెంకట్రామయ్యను స్మరించుకుంటూ అతను మెచ్చే పేదలకు బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం భగవంతుడు హర్షించదగినదని, ములుగుర్తి వెంకటరామయ్య రాజకీయాల క తీతంగా తనను ఎంతో అభిమానించే వాడని, తండ్రి పేరిట ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్న ములుగుర్తి సుధీర్ ని ప్రత్యేకంగా అభినందించారు. సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ ములుగుర్తి సుధీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మూడో నెలకు చేరుకొందని, అర్హులైన పేద వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వందమందికి 5 కేజీలు చొప్పున బియ్యం ఈరోజు అందించారని , కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల నరసింహబాబు , మాజీ ఏ.ఎం.సీ .చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, తిరుమాని రాము ,నేరేడుమిల్లి మహేష్ ,దనిమిరెడ్డి సూర్య ,లాజర్, ములుగుర్తి చంటి ,భవాని ,నరేష్, మజ్జి ప్రసాద్ ,పరసాల చిన్న, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపన చౌదరికి అస్వస్థత

**దెందులూరు, డిసెంబర్ 04(శ్రీచక్ర) :**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరికి స్వల్ప అస్వస్థత కలిగింది. ఆయన కుడి కంటిలో నల్లటి గడ్డ రావడంతో హైదరాబాదులోని ఎల్వి ప్రసాద్ ఐ ఆసుపత్రికి కు తరలించారు. చికిత్స అనంతరం అక్కడ నుంచి వైద్యుల సూచనల మేరకు కిమ్స్ ఆస్పత్రి కి తరలించి వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగుందని బిజెపి వర్గాలు తెలిపాయి. జనవరి 10వ తారీకు తర్వాత ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

## వైభవంగా ఫాదర్ అమ్మన్ రాజా సిల్వర్ జూబ్లీ వేడుకలు




**దెందులూరు, జనవరి 04 (శ్రీచక్ర) :**

దేవుని సేవలో 25ఏళ్లు ఆదర్శవంతమైన సేవలందించిన దెందులూరు ఆర్.సి.యం చర్చి ఫాదర్ జి అమ్మన్ రాజు ఆదర్శప్రాయులని ఆర్ సీయం ఏలూరుపీఠం వికార్ జనరల్ డాక్టర్ ఫాదర్ పి.బాల, సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ కరెస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్, చాన్సలర్ బాబు జార్జ్ ఫాదర్ మైకేల్ అన్నారు. గురువారం దెందులూరు ఆర్ సి ఎం చర్చిలో సిల్వర్ జూబ్లీ వేడుకలు వైభవంగా జరిగాయి. రెండు జిల్లా ల నుంచి 123 మంది ఫాదర్ ఙ సిస్టర్స్ ,బ్రదర్ లు ఆర్ సి ఎం సంగస్తులతో కలిసి దివ్య పూజ బలి అర్పించారు. అనంతరం ఫాదర్ అమ్మన్ రాజాను సిల్వర్ జూబ్లీకి వచ్చిన ప్రతి ఒక్కరు ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోతునూరు నాగులదేవునిపాడు, పెదపాడు, వేగివాడ ఫాదర్ లు డేవిడ్, జేవియర్ మెల్కియర్ పాస్కాలి లతోపాటు 120 మంది ఫాదర్‌లు అతిథులుగా పాల్గొన్నారు.

## 24వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

**వీరవాసరం, జనవరి 4 (శ్రీచక్ర) :**

మా అంగనవాడి సమస్యలు ప్రభుత్వం పరిష్కాంతవరకు ఎన్ని నిర్బంధాలు పెట్టిన అరెస్టులు చేసిన వెనకడుగు వేసేది లేదని అంగన్వాడీలు హెచ్చరించారు వీరవాసరంలో గురువారం ఉదయం 10 గంటలకు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వ ర్యంలో సమ్మె 24 రోజు కొనసాగింది. ఈ సమ్మెలో అంగన్వాడి వర్కర్స్ ఒంటికాళ్లతో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగన వాడిలను ఎన్ని నిర్బంధాలు అరెస్టులు చేసిన అధిగమించి సమ్మెను మరింత పట్టుదలతో చేస్తున్నారని అభినందనలు తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడిలా ఆకలి మరణాలతో ఆటలాడకుండా సానుకూలంగా స్పందించి న్యాయమైన సమస్యలు వేత నాలు గ్రాడ్యుటి అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల సమ్మెను విరమించి తిలేదు మరి అంత ఉధృతం చేయవలసి వస్తుందని అన్నారు.



# 24 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తూ ఉంటే వైసిపి ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం ?



**వెంకటగిరి, జనవరి 4 (శ్రీచక్ర) :**

అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 24 రోజుకు చేరింది. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, ఐసిడిఎస్ వెంకటగిరి ప్రాజెక్ట్ సిఐటియు అధ్యక్షులు ఏ మంజుల, జ్యోతి, ఉమా వెంకటగిరి మండల అధ్యక్షులు సుభాషిణి ప్రియలు మాట్లాడుతూ.. గత 24 రోజుల నుండి అంగన్వాడీలు సమ్మె చేస్తూ ఉంటే వైసిపి ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. అంగన్వాడి టీచర్లకు ఆయాలకు మినీ వర్కర్లకు వేతనాలు పెంచకపోతే వారు ఏమి తిని బతకాలని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి వెంటనే అంగన్వాడీలకు జీతాలు పెంచాలని అన్నారు. గ్రాడ్యుటీ అమలు చేయాలని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని అన్నారు. అంగన్వాడీలకు ఇచ్చిన మాట ప్రకారం హామీ ప్రకారం వేతనాలు పెంచకపోవడం మాట తప్పడం కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వాటాగా వేతనాలు పెంచాలని అన్నారు. బడా కార్పొరేట్లకు రాయితీలు ఇవ్వడం మాని అందులో వన్ పర్సెంట్ అంగన్వాడీలకు కేటాయించి వేతనాలు పెంచాలని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని అన్నారు. లేదంటే ఆందోళనల్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 300 మంది అంగన్వాడీ కార్మికులు పాల్గొనడం జరిగింది. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వెంకటగిరి ప్రాజెక్ట్ సెక్టార్ లీడర్స్ ప్రాజెక్ట్ లీడర్స్ పాల్గొనడం జరిగింది.

# అనారోగ్యంతో పేగ పంచాయతీ కార్యదర్శి మృతి..



**చింతూరు,జనవరి4 (శ్రీచక్ర):**

అనారోగ్యంతో బాధపడుతూ పేగ గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లాడి. ఈశ్వరరావు(29) గురువారం మృతి చెందారు. గత మూడు సంవత్సరాలుగా చింతూరు మండలంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం నుండి ఈశ్వరరావు లెప్టోస్పిరోసిస్ వైరస్ తో బాధపడుతున్నారు. కాకినాడ లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతూ గురువారం ఈశ్వరరావు తుది శ్వాస వదిలారు. ఈశ్వరరావు మృతి చెందడంతో చింతూరు మండల పంచాయతీ కార్యదర్శులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

# బీసీ సభకు తరలి వెళ్ళిన బీసీ నాయకులు



**గూడూరు రూరల్, జనవరి 4 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గూడూరు నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు బీసీ నాయకులు తీగల సురేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం మంగళగిరిలో జరిగిన బిసి జయహో సమావేశానికి గూడూరు డివిజన్ టిడిపి బీసీ అధ్యక్షులు కందల బాలకృష్ణ యాదవ్ పిలుపుమేరకు చిట్టమూరు,వాకాడు,కోట మండలాల నుండి బీసీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సమావేశంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రానున్న రోజులలో బీసీ కులాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి దామాస పద్ధతిలో బీసీలకు న్యాయం చేయడం జరుగుతుందని ఈ అరాచక పాలనను అంతమందించి బీసీ ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు ఏకధాటి పై నడిచి రానున్న రోజులలో వారి బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నేడు అరాచక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డిని గద్దె దించి సమన్యాయం,సమధర్మం అన్న సిద్ధాంతంతో ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీని అన్ని కులాలు వారు గెలిపించు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పేద ప్రజల పార్టీ అని గుర్తింపు పొందిన విషయం అందరికీ తెలిసిన విషయమేనని ప్రతి ఒక్కరూ టిడిపిని గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమానికి గూడూరు నియోజకవర్గంలోని కోట,వాకాడు,చిట్టమూరు మండలాలకు చెందిన నాయకులు మధు యాదవ్, వేగూరు గోపాలయ్య,కిషోర్, చెంచురామ ఆచారి, జమిందార్ బాబు,కోటి తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర



**బాలాయపల్లి, జనవరి 4 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం, బాలా యపల్లి మండలం,సంగవరం గ్రామంలో "వికసిత్ భారత్ సంకల్పయాత్ర " బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్. ఎస్. ఆర్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన విశ్వకర్మ యోజన ఆవాస యోజన కిసాన్ సమాన్ నిధి యోజన అలా అనేక కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి, వాటి ప్రయోజనాల గురించి సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరికీ తెలియ జేయాలని అధికారులు చూసుకోవాలన్నారు, అర్హులైన వారందరికీ అవి అందేలా చేయాలన్నా రు. నరేంద్ర మోడీ క్యాలెండర్లు,తొమ్మిది సంవత్స రాల సుపరిపాలన కరపత్రములు, అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల ప్రెసిడెంట్ నీలకంఠం.మురళి ,వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, భారతీయ జనతా పార్టీ మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాటకు కట్టుబడ్డ సీయంకు అండగా నిలుద్దాం

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- రానున్న ఎన్నికల్లో 175కు 175 స్థానాలను ఆయనకు ప్రతిఫలంగా ఇద్దాం
- సంగంలో పించన్ల పెంపు ఉత్సవంలో ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి



**సంగం, జనవరి 4 (శ్రీచక్ర) :**

దేశ చరిత్రలోనే తాను ముఖ్యమంత్రి అయితే ఈ పథకాలు అమలు చేస్తానని చెప్పి నూటికి నూరు శాతం మాటకు కట్టుబడ్డ వ్యక్తి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అలాంటి వ్యక్తిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం మండల కేంద్రమైన సంగం తుంగా దయాకర్ రెడ్డి కళ్యాణ మండపంలో వైఎస్సార్ పించను కానుక పెంపు ఉత్సవాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొని మండలంలో నూతనంగా మంజూరైన పించన్లను పలువురు లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి అందించని విధంగా పించను నగదు రూ. 3వేలు అందచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, తాను చెప్పిన ప్రతి మాట, ప్రజలకు చేస్తానని ప్రతి సంక్షేమాన్ని చేతల్లో చేసి చూపించారని అన్నారు. ప్రజలకు అందచేస్తున్న సంక్షేమ పథకాలు వారికి నేరుగా అందచేసే విధంగా వాలంటీర్ వ్యవస్థను, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటు చేశారని, వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి 1వ తేది ఉదయమే పించను అందచేస్తున్నారని అన్నారు. అర్హతే ప్రమాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సామాజిక పించన్లు అందచేస్తున్నారని, పించను నగదు పెంచడమే కాకుండా పెన్షనర్ల సంఖ్య కూడా ఇప్పుడు భారీగా పెరిగిందని, ఈ నెలలో ఒక్క సంగం మండలంలోనే 85 నూతన పించన్లు మంజూరు కావడం జరిగిందని వివరించారు. సంగం మండల వ్యాప్తంగా 6775 మందికి సామాజిక పించన్లు అందచేయడం జరిగిందని, దీని ద్వారా ప్రతి నెల పించన్లకు రూ. 2.07 కోట్లు అందచేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేయలేని కారణంగా ప్రస్తుతం వాలంటీర్ల వ్యవస్థపై ప్రతిపక్ష పార్టీలు బురద చల్లుతూ తమ ప్రభుత్వం వస్తే వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేసి తమ కమిటిలతో పించను పథకాన్ని రాజకీయంగా వాడుకుని అవ్వతాతలను ఇబ్బందులకు గురిచేస్తారని అన్నారు. అలాంటి వారు చెప్పిన మాటలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నే కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అన్నింటా నెం. 1గా నిలబెట్టేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న జగనన్నకు ఆయన కోరుకున్న 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థుల విజయమే మనమంతా కలిసి ఇచ్చే ప్రతిఫలమని, సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించేలా అందరం కృషి చేద్దామని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐడీ డిఎస్పీ రాంబాబుని కలిసిన దాసరి

**నెల్లూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

నెల్లూరు సిఐడి డిఎస్పీగా పని చేస్తున్న వాకా రాంబాబు కు అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ వచ్చింది. ఈ సందర్భంగా సిఐడి డిఎస్పీగా వాకా రాంబాబు ని నెల్లూరు జిల్లా బిజెపి సెక్రెటరీ దాసరి ప్రసాద్ గౌడ్ గురువారం నాడు ఉదయం మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టి అంచలంచెలుగా ఎదిగి సిఐ తరువాత డిఎస్పీగా కొనసాగారు. నేడు ఏఎస్పీ గా ప్రమోషన్ వచ్చింది. పని చేసిన ప్రతి చోట ఇటు ప్రజల్లో అటు తన పై స్థాయి అధికారుల వద్ద కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. దేశములోనే అతి కొద్ది మంది పోలీసులకు దక్కే అత్యున్నత పురస్కారం అయిన " ఇండియన్ పోలీసు మెడల్ " ని భారత రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. ఆయన పని చేసిన ప్రతి చోట తన కర్తవ్య బాధ్యతలకు న్యాయం చేసి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. త్వరలోనే ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక సిబ్బందికి శిక్షణా కార్యక్రమం





**ఉదయగిరి/వింజమూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

వింజమూరు లోని ఐదవ ఆర్ బి కే నందు గురువారం నాడు ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీ డి పి ఎం అడిషనల్ డిపిఎం మాలకొండయ్య మునిరత్నంలు రైతులకు మరియు వ్యవసాయ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంలో రైతులు రారాజులుగా చేయవచ్చన్నారు ఖర్చు తక్కువ నికర ఆదాయం ఎక్కువగా ఉంటుందని అన్నారు. మనిషి ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని ఆహార పదార్థాలతోనే సాధ్యమవుతుందని తెలిపారు. విష రసాయనాలు లేని 100% ప్రకృతి వ్యవసాయం ను రైతులు సాగు చేయాలన్నారు వ్యవసాయంలో అధిక రసాయనాల వాడకం తగ్గించి సేంద్రీయ మరియు సాంప్రదాయ ఎరువులు వాడాలని అన్నారు. దాని ద్వారా ఒక్క ఆవు ద్వారా 25 ఎకరాల పంటను సాగు చేయవచ్చు అని తెలిపారు. ఆవు పేడ మూత్రము ఘనామృతం జీవామృతం గా మరియు విత్తన శుద్ధి చేయవచ్చని చెప్పారు. మన పొలాలలో లభించే ఆకులు అలములతో చేసిన కషాయములతో భూమాత సారాన్ని పెంచి ప్రకృతి సహజమైన విధానంలో వ్యవసాయాన్ని సాగు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని దైవంగా భావించాలని పచ్చని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో నూతనంగా వస్తున్న పద్ధతులను అనుసరించి సరియైన పద్ధతిలో ప్రకృతి పద్ధతులను పాటిస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకొని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ చంద్ర ఎంప్టీ అంజన రెడ్డి ఎల్తు హజరత్ సుజాత వినోద్ మరియు ఇతర వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# గుణ్ణంను పరామర్శించిన పలువురు నేతలు



**ఉదయగిరి/వింజమూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

వింజమూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు గుణ్ణం ప్రసాద రెడ్డి మాతృమూర్తి గుణ్ణం నారాయణమ్మ మృతి చెందగా ఆమె కుమారుడు గుణ్ణం ప్రసాద్ రెడ్డి ని పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించారు. నారాయణమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం నాడు తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని తెలుసుకుని వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి వెంకట రంగారావు, వైసీపీ మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులు రెడ్డి, కాలం బుజ్జి రెడ్డి,వివిధ పార్టీల నాయకులు ఆయనను కలిసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నరసింగాపురం గ్రామంలో పర్యటించిన సుధా రెడ్డి





- మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

**చంద్రగిరి, జనవరి 4 (శ్రీచక్ర) :**

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికిన జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామ శివాలయం గుడి నందు చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి చేపట్టిన "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" మరియు "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం కొనసాగుతుంది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పులివర్తి సుధా రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి సుధా రెడ్డి కి బ్రహ్మరథం పడుతున్నారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారు. పులివర్తి సుధా సమస్యలు సేకరిస్తూ... భరోసా కల్పిస్తూ... ముందుకు సాగుతున్నారు.

## అవిలాల పంచాయతీ, అంబేద్కర్ కాలనీలో ఇంటింటికి పులివర్తి నాని









- ప్రధాన సమస్యలు రోడ్లు,కాలువలు, ఇంటి పట్టాలు, తెలుగు గంగ నీళ్లు
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని" దృష్టికి గ్రామస్తుల సమస్యలు

**తిరుపతి రూరల్, జనవరి 4 (శ్రీచక్ర) :**

తిరుపతి రూరల్ మండలం, అవిలాల పంచాయితీ, అంబేద్కర్ కాలనీలోలో సమస్యలు తిష్ట వేశాయని, ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నా పట్టాలు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి తెలిపారు. గురువారం "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాలలో భాగంగా పులివర్తి నాని అవిలాల పంచాయితీ అంబేద్కర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పట్టాలు, డ్రైనేజీ, కాలువలు, రోడ్లు, త్రాగు నీరు లేక పంచాయితీలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిందని పులివర్తి నాని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని పులివర్తి నాని హామీ ఇచ్చారు.

## చిల్లకూరు బైపాస్ సమీపంలో రోడ్డు ప్రమాదం సైకిల్పై వెళ్తున్న వ్యక్తిని ఆటో వెనుక నుంచి ఢీ కొట్టిన ఆటో










**గూడూరు రూరల్, జనవరి 4 (శ్రీచక్ర) :**

చిల్లకూరు బైపాస్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది సైకిల్పై వెళ్తున్న వ్యక్తిని వెనకనుంచి ఆటో ఢీకొనడంతో అక్కడున్న ప్రజలు హుటాహుటిన గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించి తెలియజేశారు ఇతను చిల్లకూరులోని అరుంధతి పాలెంలో నివాసముంటున్న మల్లయ్య చిల్లకూరులో టపాసుల అంగట్లో పనిచేస్తున్న జీవనం సాగిస్తూ ఉంటాడని పని నిమిత్తమై వెళ్లే సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది అని తెలియజేశారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న చిల్లకూరు పోలీసులు.

## కార్మిక చైతన్య బస్సు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన పులివర్తి నాని



**తిరుపతి, జనవరి 4 (శ్రీచక్ర) :**

చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలంలో కార్మిక చైతన్య బస్సు యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన పులివర్తి నాని. అనంతరం రాష్ట టి.ఎన్.టి.యు.సి కార్యదర్శి మధు మాట్లాడుతూ ఈనెల 6వ తేదీన టెక్కలి నుంచి కుప్పం వరకు ప్రారంభం కానున్న కార్మిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో టి.ఎన్.టి.యు.సి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాతలుకు మూడు వేల రూపాయలు పెన్షన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి దే

- నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



**వెంకటగిరి, జనవరి 4 (శ్రీచక్ర) :**

వెంకటగిరి పట్టణంలో నేదురుమల్లి బంగాళాలో వైయస్సార్ పెన్షన్ కానుక అవ్వ తాతలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది 250 రూపాయలు పెంచుకుంటూ పోతు ఈ ఏడాది జనవరి 2024 సంవత్సరానికి 3000 రూపాయలు పెన్షన్ కార్యక్రమానికి వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మూడు మండలాల లబ్ధిదారులకు వైయస్సార్ పెన్షన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంతేకాకుండా గత ప్రభుత్వంలో పెన్షన్లు 400 కోట్ల రూపాయలు ప్రభుత్వం మీద భారం పడేది, కానీ ఈ ప్రభుత్వం పై 1900 వందల కోట్ల రూపాయలు భారం పడుతున్న కూడా ఇవేమీ లెక్క చేయకుండా ఇచ్చిన మాట కోసం ప్రభుత్వం పై ఎంత భారం పడుతున్న సరే భరిస్తూ 3000 రూపాయలు పెన్షన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలియజేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని ప్రభుత్వం పథకాలు మన రాష్ట్రంలో పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమ్మ ఒడి, ఆసరా, 3000 రూపాయలు పెన్షన్లు, వాహన మిత్ర, వైయస్సార్ ఆసరా, విద్యార్థులకు నాడు నేడు వంటి, ఇస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ఐదు లక్షల రూపాయల నుంచి 20 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ వైద్యం పేద ప్రజలకు ప్రభుత్వం అని తెలిపారు. రాబోయే 2024లోవైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నక్క భానుప్రియ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దొంతు శారద, వైస్ చైర్మన్లు ఉమా మహేశ్వరి బాలయ్య, దక్కిలి ఎంపీడీవో, వెంకటగిరి ఎంపీడీవోలు, కౌన్సిలర్లు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుక్ర, శని వారాల్లో కళ్యాణి డ్యామ్ నీటికి అంతరాయం : కమిషనర్ హరిత



**తిరుపతి, జనవరి 4 (శ్రీచక్ర) :**

తిరుపతికి నీటి సరఫరా చేయు కళ్యాణి డ్యాం పైప్ లైన్ మెయింటెనెన్సులో భాగంగా శ్రీనివాస మంగాపురం రైల్వే క్రాసింగ్ నందు కొత్తగా వేసిన గ్రావిటీ పైప్ లైన్ కు ఇంటర్ కనెక్షన్ చేయు పనిని చేపట్టుచున్నందున నగరము నందలి 25,28,32,36,30,34, 35,36,38,27,28,32, 21వ వార్డుల్లో 5,6వ తేదీల్లో (శుక్రవారం, శనివారం) మంచి నీటి సరఫరాకు అంతరాయము కలుగునని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యవసరమయిన వార్డు లలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. ట్యాంకర్ కొరకు సంప్రదించవలసిన అధికారులు డిఈఈలు శ్రావణి - 9849906680 (వార్డు నెం. 34,35,36,38), మహేష్ - 9949095227, రాజు - 9849983061 (వార్డు నెం. 27,28,28, తేజేస్వని - 9618888019 (వార్డు నెం. 25,28,32,36, 30) సంప్రదించాలని కమిషనర్ హరిత తెలియజేసారు.

## తిరుపతిలో హౌసింగ్ జియో ట్యాగింగ్ మేళా



**తిరుపతి, జనవరి 4 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా తిరుపతి నగర పరిధిలో ఇంటి పట్టాలు మంజూరు చేసిన లబ్ధిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్టేజ్ అప్డేషన్ జియో ట్యాగింగ్ ప్రత్యేక మేళాకు వెళ్లే బస్సులను తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ గత సంవత్సరంలో ఇంటి పట్టాలు మంజూరు చేసిన లబ్ధిదారులకు చిందేపల్లి, ఎం.కొత్తపల్లి, కల్లూరు, జి పాలెం, సూరప్పకాసం లేఔట్లలో ఇంటి నిర్మాణం పూర్తయిన లబ్ధిదారులకు మెగా అప్డేషన్ జియో ట్యాగింగ్ కార్యక్రమాన్ని కమిషనర్ హరిత ఆదేశాల మేరకు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈలు, సెక్టోరల్ ఆఫీసర్లు, హౌసింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తిరుపతి అభివృద్ధికి ప్రజలు సంతోషిస్తున్నారు-ఎమ్మెల్యే భూమన





- మౌలిక సదుపాయాలకే ప్రాధాన్యత - మేయర్ శిరీష, కమిషనర్ హరిత

**తిరుపతి, జనవరి 4 (శ్రీచక్ర) :**

తిరుపతి నగరం దినదినాభివృద్ధి చెందుతుంటె నగర ప్రజలు సంతోషిస్తున్నారని తిరుపతి ఎమ్మెల్యే, టీటీడి చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో నాలుగు ప్రాంతాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులను, సుందరీకరణ పనులను గురువారం టీటీడీ చైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ తిరుపతి నగరం మరింత అభివృద్ధి సాదించాలనే తపనతో ప్రజా ప్రతినిధులుగా తామంతా అధికారుల సహకారంతో పని చేస్తున్నామన్నారు. గడిచిన రెండు సంవత్సరాల ముందు తిరుపతి ఎలా వునింది, నేడు ఎలా వుందో అందరూ పరిశీలించాలన్నారు. ఇరుకు రోడ్లతో నగరంలో తిరగాలన్నా, నగరానికి బయటకు వెల్లాలన్నా అనేక ట్రాఫిక్ ఇక్కట్లతో సతమతమయ్యే వాళ్ళామని గుర్తు చేస్తూ నేడు అంతర్గత రోడ్లు గాని, ప్రధాన రహదారులు గాని, మాస్టర్ ప్లాన్ రోడ్లు గాని, ఫ్రీ లెఫ్టులు గాని, అండర్ బ్రిడ్జిలు గాని, ఫ్లై ఓవర్ గాని చూస్తే నగరం ఎంతగా అభివృద్ధి చెందిందో అర్థమవుతుందన్నారు. భవిషత్తులో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని భూమన స్పష్టం చేసారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి సహకారంతో, నగరపాలక సంస్థ కౌన్సిల్ సభ్యులు, ముఖ్యంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ చొరవతో అందరూ సమిష్టిగా నగరాభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. తిరుపతిలో అన్ని సౌకర్యాలు కల్పించేలా తమ కౌన్సిల్ కృషి చేస్తుందని మేయర్ శిరీష అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత మాట్లాడుతూ గురువారం నారాయణపురం ప్రారంభం వద్ద 40 లక్షలతో నిర్మించిన ఐలాండ్ సుందరీకరణ పనులను, 33 లక్షలతో రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ కూడలి వద్ద నిర్మించిన సూర్య నమస్కారముల ప్రతిమలను, సుందరీకరణ పనులను, శ్రీనిధి రెసిడెన్సీ వద్ద 63.45 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డులు, మురికి కాలువలను అదేవిధంగా 40 లక్షలతో శ్రీనగర్ కాలనీ వద్ద నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రారభత్సవ వార్డుల కార్పొరేటర్లు తమ్ముడు గణేష్, ఈశ్వరీ, సునీత, అనీష్ రాయల్, బోకం అనీల్, ఇతర కార్పొరేటర్లు ఆరణి సంధ్య, ఆధం రాధాకృష్ణ రెడ్డి, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, మహేష్, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాలగిరి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్.పి.టి.సి వెంకటమునిరెడ్డి, చంద్ర, అనీల్, పడమటి కుమార్, తిమ్మారెడ్డి, తాళ్ళూరి ప్రసాద్, దేవదానం, జయచంద్రారెడ్డి, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



## పదో రోజు కొనసాగిన మున్సిపల్ కార్మికుల సమ్మె




**వెంకటగిరి, జనవరి 4 (శ్రీచక్ర) :**

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 10వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు తిరుపతి జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు టి సుబ్బయ్య ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సమ్మె విచ్చన్నం చేయడం మానుకొని మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కరోనా టైంలో ప్రాణాలు తెగించి ప్రజలకు సేవ చేసినటువంటి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం అన్యాయమని అన్నారు. ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులకి ఏమైతే హామీ ఇచ్చారో ఆ హామీలన్నిటిని అమలు చేయాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యకర్తలు నాయకులు పారిశుధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది.

## గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం వైపు గడ్డం అడుగులు

- స్థానికత ప్రాతిపదికన అభ్యర్థుల జాబితాలో గడ్డం సహదేవ్
- సహదేవ్ పేరును పరిశీలిస్తున్న వైకాపా అధిష్టానం

**గూడూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**



తిరుపతి జిల్లా గూడూరు రూరల్ మం డలం కొమ్మనేటూరు ఎంపీటీసీ సభ్యుడు గడ్డం సహదేవ్ అలియాజ్ వెంకట సుబ్బయ్య గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం వైపుగా అడు గులు వేస్తున్నారు. ఇందుకు సంబంధించి పార్టీ నేతలతో ఇప్పటికే సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. స్థానికత ప్రాతిపదికన ఎంపీటీసీ సభ్యుడు సహదేవ్ కూడా ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న వారి వరుసలో ఉన్నారు. వ్యా పార రీత్యా నెల్లూరు, హైదరాబాద్ తదితర ప్రాం తాల్లో స్థిరపడినా, పుట్టిన గడ్డ మీద ఉన్న మమకారంతో అనేక కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ప్రజా క్షేత్రంలో తొలిసారిగా అడుగుపెట్టి ఎంపీటీసీ సభ్యుడుగా స్వతం త్రంగా బరిలో నిలిచారు. విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. అనంతరం వైసిపి తీర్థం పుచ్చుకొని ప్రస్తుతం వైకాపాలో కొనసాగుతున్నారు. వివరాల్లోకి వెళ్తే గడ్డం సహదేవ్ గూడూరు నియోజకవర్గంలో విద్యాభ్యాసం పదవ తరగతి వరకు కొనసాగింది. ఆ తర్వాత ఇంటర్, డిగ్రీ, ఉన్నత విద్య కోసం పట్టణాలకు వెళ్లారు. తదుపరి ఆర్టీసీ లో కండక్టర్ గా ఉద్యోగం చేశారు. ఆ సమయంలోనే ఉపాధి అవకాశాలు యువతకి కల్పించడంలో తనదైన శైలిలో ముందుకు సాగారు. నెల్లూరులో ఇమేజ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ పేరుతో కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించి మీ అందరితో కంప్యూటర్ రంగంలో ప్రవేశం కల్పించారు. జీవనోపాది అవకాశాలు మెరుగుపరిచారు. అనంతరం రాజకీయాలపై మక్కువతో ఉద్యోగం వదిలి స్వతంత్ర అభివృద్ధిగా గూడూరు మండలం కొమ్మనేటూరు ఎంపీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొంది వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆ తర్వాత కూడా అనేక సేవా కార్యక్రమాలు పాల్గొన్నారు. క్రీడా పోటీల నిర్వహణలో సహకారం అందించారు. విద్యావసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేశారు. ఈసారి జరిగే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందు నుంచే పావులు కలిపారు. ఈ క్రమంలో భాగంగా పార్టీ అగ్ర నాయకుల నుంచి లోకల్ గా ఉండే నాయకత్వం వరకు అందరితో సత్సంబంధాలు నెరిపారు.

## గూడూరు బిజెపి అభ్యర్థిగా గిద్దలూరి మనోజ్ కుమార్

**గూడూరు రూరల్, జనవరి 4 (శ్రీచక్ర) :**




బిజెపి పెద్దలు మనోజ్ వైపే చూపు బిజెపి నుండి గూడూరులో అభ్యర్థిగా మనోజ్ కుమార్ నీ బరిలో దింపాలని బిజెపి పెద్దలు మంతనాలు ఏబీవీపీ విద్యార్థి నాయకుడుగా జాతీయ స్థాయిలో పనిచేసిన మనోజ్ ను ఈసారి అభ్యర్థిగా అవకాశం మనోజ్ ప్రస్తుతం బిజెపి యువత విభాగం భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యత వహిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ గూడూరు అభ్యర్థిగా గతంలో ఏబీవీపీలో జాతీయ స్థాయిలో పనిచేసిన గిద్దలూరి మనోజ్ కుమార్ కు అవకాశం ఇయ్యాలని బిజెపి పెద్దలు మంతనాలు జరుపుతున్నారు, గూడూరు పట్టణంలో స్థానికులుగా ఉంటూ ఏబీవీపీలో విద్యార్థి సమస్యలు పరిష్కరిస్తూ జాతీయస్థాయిలో బాధ్యతలు పనిచేసిన మనోజ్‌కు ఈసారి అవకాశం ఇవ్వాలని బిజెపి పెద్దలు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పథకాలు రాష్ట్రానికి అందిస్తున్న సహాయం ఇలాంటి అంశాలతో మనోజ్ను బరిలోకి దింపాలని పెద్దలను నిర్ణయం తీసుకున్నట్లు బిజెపి వర్గాలో సమాచారం, మంచి నాయకత్వ లక్షణాలతో యువకుడు ఉత్సాహవంతుడైన మనోజ్ కి అవకాశం ఇయ్యాలని అనేకమంది పెద్దలు కూడా మనోజ్ కు మద్దతు పదవతున్నారని, మనోజ్ లాంటి నాయకుడికి అవకాశం ఇస్తే గెలుపు అవకాశాలు ఉంటాయని అందుకే ఏబీవీపీలో పని చేసిన మనోజ్‌ను ఈసారి అభ్యర్థిగా ఎంపిక చేసే అవకాశం ఉందని సమాచారం.

## వైఎస్ఆర్సీపీలో టీడీపీకి చెందిన 35 కుటుంబాలు చేరిక

- పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన... తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తిరుపతి రూరల్, జనవరి 4 (శ్రీచక్ర) :**



పాకాల మండలం శంఖంపల్లి గ్రామానికి చెందిన టీడీపీకి చెందిన 35 కుటుంబాలు వైఎస్ఆర్సీపీ లో చేరారు. గురువారం తుమ్మల గుంటలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలకు అతీతంగా అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పనితీరుకు ఆకర్షితులమై వైఎస్ ఆర్సీపీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ పాలన కూడా ప్రజారంజకంగా ఉన్నట్లు తెలియజేశారు. టిడిపి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ లో చేరిన వారిలో మురళి, బాలాజీ, రామారావు, శారద, వెంకటస్వామి, దొరస్వామి, కిషోర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమం లో శంఖంపల్లి పార్టీ ఇంఛార్జి లోకనాధ రెడ్డి, పంచాయతీ కన్వీనర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## హామీ మేరకు పింఛన్లు పెంచిన ఘనత సీఎం జగన్‌దే

- ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ






**గూడూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

గూడూరు రెండోపట్టణ పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాంతంలో ఏర్పాటై ఉన్న జీ.ఎస్సార్ పురపాలక పాఠశాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ హాజరయ్యారు వారి చేతులమీదుగా వృద్దులకు పించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ..మాట తప్పని, మడమ తిప్పని నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు..పేదలకు ఇచ్చిన హామీ మేరకు అన్నీ సంక్షేమ పథకాలు అందించారని కొనియాడారు. చంద్రబాబు హయాంలో పించన్లు పెంచలేదని, అభివృద్ధి పనులు శిలాఫలకాలనే పరిమితమయ్యాయని వివరించారు స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ...వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేశారన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంను చేయాలని,అందరూ సహకరించాలని కోరారు. చెప్పిన ప్రకారం పించన్ ను మూడు వేల రూపాయలకు పెంచారని ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, వైకాపా పట్టణ అధ్యక్షుడు బోమిడి శ్రీనివాసులు,నాయకులు కోడూరు మీరారెడ్డి,రాఘవరెడ్డి,సుబాన్, నరసయ్య వినీష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి లేని భారత నిర్మాణం కోసం యువత కంకణబద్దులు : కావాలి సీసీఆర్ ప్రతినిధి గుత్తి త్యాగరాజు

- సీసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కాళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహణ



**వరదయ్యపాలెం, జనవరి 4( శ్రీచక్ర) :**

కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ (సీసీఆర్) ఆధ్వర్యంలో అవినీతి రహిత భారతదేశం అను అంశం పై వ్యాసరచన పోటీలను స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాలనందు గురువారం ప్రిన్సిపాల్ పద్మావతి నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో 19 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఆర్ జె ఎస్ గుత్తి త్యాగరాజు విద్యార్థులతో మాట్లాడుతూ సాధారణ ప్రజలు సైతం నేడు సమాజం లో అవినీతి చేత ఎదుర్కొంటున్న సమస్యలు,పడుతున్న కష్టాలు, ప్రతి రోజు కూడా వార్త పత్రికలు, మీడియా లో వస్తున్న అవినీతి అధికారుల బాగోతాలు,ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు అధికారులు లంచం కోసం పేద ప్రజలను సైతం నానా రకాలుగా పెట్టె ఇబ్బందులు తొలగిపోవాలని, అవినీతి లేని భారతదేశం చూడాలని ప్రతి ఒక్క విద్యార్థి కలలు కనాలని, భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం చెపినట్టు ఆ కలలు సాకారం చేసే దిశగా,లక్ష్యం వైపు ముందుకు సాగాలని,గ్రామ స్థాయినుండి,తరగతి గదుల మధ్య నుండే లక్ష్య సాధనకు సంకల్పం తీసుకోవాలి అని తెలిపారు. మనకెందుకు అనే ధోరణి వీడాలని,మన గ్రామాన్ని, మండలాన్ని,నియోజకవర్గంను,జిల్లా ను,రాష్ట్రము,దేశమును అవినీతి లేని భారత దేశంగా నిలిపెందుకు నేటి యువత కంకణబద్దులు కావాలని సూచించారు. సింగపూర్,జపాన్ లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకుని,మనం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు అవినీతి నిర్మూలన కోసం 14400 లాంటి టోల్ ఫ్రీ నెంబర్ లు,ఏసీబీ లాంటి సంస్థలు,వాటి ఫోన్ నెంబర్ లు, మెయిల్ ఐడి లు,వెబ్ సైట్ లాంటివి తెలియజేస్తున్నప్పటికి,ఎక్కువ శాతం ప్రజలు ఆ పని చేయలేక పోతున్నారు. అంటే ఈ సమాజన్ని అవినీతి పరులు ఎలా భయభ్రాంతులకు గురిచేస్తున్నారో గమనించాలి అన్నారు. అందువలన అవినీతిని తరిమి కొట్టెందుకు అడుగులు వేయాలని తెలిపారు. ప్రిన్సిపాల్ ని ఇటీవల వ్యాసరచన పోటీలకు అనుమతి కోరగా,అవకాశం ఇచ్చినందుకు ప్రిన్సిపాల్ పద్మావతి కు,కళాశాల సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. వ్యాస రచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులను గుత్తి త్యాగరాజు అభినందనలు తెలిపారు. మిగిలిన విద్యార్థులు కూడా అవినీతి అంతం-మన పంతం లక్ష్యం వైపు అడుగులు వేసేందుకు సంసిద్ధం కావాలని అన్నారు.

# సంక్షేమ పాలనను పదికాలాల పాటు ఆదరిద్దాం : ఎమ్మెల్యే భూమన





- గతంలో ఎప్పుడూ చూడని అభివృద్ధి తిరుపతిలో చేశాం
- మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్

**తిరుపతి, జనవరి 4 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పలాలు అందిస్తున్న జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని పదికాలాల పాటు ఇలాగే కొనసాగించేందుకు సహకరించాలని టిటిడి ఛైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ పరిధిలోని రాణీ పరాంతక దేవి మార్గంలో గురువారం సాయంత్రం నిర్వహించిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ వారోత్సవాల సభలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి, కార్పొరేటర్లు ఎస్.కే.బాబు, రాధారెడ్డి, అనిల్ కుమార్, ప్రవల్లిక రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచేది జగనన్న ఒక్కరేనన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రి అన్నారు. పెన్షన్ 3,000 రూపాయలకు పెంచుతామని చెప్పి, ఇచ్చిన మాట ప్రకారం ఇస్తున్న జగన్ మోహన్ రెడ్డి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాల కింద మూడు లక్షల 30 వేల కోట్ల రూపాయలు పేదలకు పంచిన గొప్ప వ్యక్తి జగన్ అన్నారు. ప్రపంచంలోనే ఏ ముఖ్యమంత్రి, దేశాధ్యక్షులు, ప్రధానమంత్రి కూడా చేయని విధంగా ప్రజలకు మంచి చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి దేనని అన్నారు. పెత్తందార్లు, ధనికుల మీద పన్నుల కింద వేసి, పేదవాళ్ల పరం చేస్తున్న గొప్పవ్యక్తి జగన్ అన్నారు. తిరుపతిలో 26 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత కూడా ఆయనదేనని అన్నారు. తిరుపతి అభివృద్ధికే 1,700 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి చొరవ వల్లే ఓ వైపు సంక్షేమం, మరో వైపు తిరుపతి అభివృద్ధి సాధ్యమైందనీ అన్నారు. తిరుపతి అభివృద్ధి పై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోందనీ అన్నారు. జాతీయ మీడియానూ ఆకర్షించిన నగరం మన తిరుపతి అన్నారు. 3,600 వ్యాధులకు ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం అన్నారు. టీటీడీలో ఏడున్నర వేల మంది ఉద్యోగస్తులకి ఇళ్ల పట్టాలు ఇప్పించడం జరిగింది. పారిశుధ్య కార్మికులకు జీతం 6 వేల రూపాయలు పెంచాం. కాంట్రాక్టు ఉద్యోగులకు ఏడాదికి మూడు శాతం చొప్పున జీతాలు పెంచడం జరిగిందనీ, లడ్డూ తయారు చేస్తున్న 600 మంది వైష్ణవ బ్రాహ్మణులకు ఒక్కొక్కరికి పదేసి వేల రూపాయల చొప్పున జీతం పెంచామని ఇదంతా జగన్మోహన్ రెడ్డి చొరవతో జరిగిందని అన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి లు మాట్లాడుతూ తిరుపతి నగరంలో మునుపెన్నడూ చూడని అభివృద్ధి ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కౌన్సిల్ ఏర్పడిన తరువాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 22 మాస్టర్ ప్లాన్ రోడ్లను వేసి సరి కొత్త తిరుపతిని తయారు చేశామని అన్నారు. రాష్ట్రానికీ, దేశానికే తిరుపతి ఓ ఆదర్శ నగరంగా రూపొందుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిమ్మ నాయుడుపాలెం గ్రామ పరిధిలో ఇటుక బట్టీల తయారీ మానుకోవాలి

- తిమ్మనాయుడుపాలెం గ్రామస్తులు ఆవేదన
- అన్లోడ్ చేస్తున్న బొగ్గు ట్రిప్పర్ వద్ద స్థానిక గ్రామస్తుల ఆందోళన
- పాఠశాలకు పది మీటర్ల దూరంలో ఇటుక బట్టీల తయారీ ఏమిటనీ స్థానికులు ప్రశ్న



**కోట, జనవరి 4 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని తిమ్మనాయుడుపాలెం గ్రామ పరిధిలో నివాస గృహాలు ప్రక్కనే ఇటుక బట్టీల తయారీ మానుకోవాలని తిమ్మనాయుడుపాలెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తిమ్మనాయుడు పాలెం గ్రామ పరిధిలో నివాస గృహాల ప్రక్కనే బుధవారం రోజున ఇటుక బట్టీలను కాల్చడానికి ట్రిప్పర్ లో బొగ్గు రావడం జరిగింది.అయితే ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక పలువురు గ్రామస్తులు ఆ ట్రిప్పర్ వద్దకు వెళ్లి ఇక్కడ ఇటుక బట్టీలు తయారీ మానుకోవాలని కాసేపు ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం గ్రామస్తులు కొసన.శ్రీనివాసులు,కోట. వేణుగోపాల్,కొసన.వెంకట కృష్ణయ్య,సర్వేపల్లి ప్రభాకర్ లు మాట్లాడుతూ ఇటుక బట్టీల తయారీతో గత కొన్ని సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు పడుతున్నామని గుర్తు చేశారు.ఇటుక బట్టీలు కాల్చినప్పుడు గాలి ద్వారా పొగ నివాస గృహాలకు రావడంతో నానా రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు చదువుకునే పాఠశాలకు పది మీటర్ల దూరంలో ఇటుక బట్టి తయారు చేయడం ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక అధికారులు స్పందించి ఇటుక బట్టీలు తయారీని నివాస గృహాలకు దూరంగా తయారు చేసుకునేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

## అమ్మవారి సేవలో సమాచార పౌర సంబంధాల శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

**తిరుచానూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని సమాచార పౌర సంబంధాల శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ దర్శించుకున్నారు.వారికి ఆలయ ఏవీఎస్ఓ శైలేంద్ర బాబు, ఏఈఓ రమేష్, సూపర్డెంట్ శ్రీవాణి, ఇన్స్పెక్టర్ ప్రసాద్, వి.ఐ.రామ్మోహన్, ఆగమ సలహాదారి శ్రీనివాస్చార్యులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమ సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం అమ్మవారి ఆశీర్వాదం మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాచనం చేసి అమ్మవారు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## జగన్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు

- ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు గుడ్ బై ఓట్లతో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు



**తిరుపతి, జనవరి 4 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పాలనాపరంగా అన్ని విధాల ఇన్ బ్యాలెన్స్ దుగా నడుస్తోందని అందుకే ప్రజల్లో వైయస్సార్సీపి ప్రభుత్వంపై వ్యతిరేకత తిరుగుబాటు వచ్చిందని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు జిల్లా కార్యదర్శి యశ్వంత్ రెడ్డిపేర్కొన్నారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురువారం ఉదయం జరిగిన మిర్యాల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు నెలసరి జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు చేస్తున్నపోరాటాలకు న్యాయం చేయలేక చేతులెత్తేసారన్నారు. వైయస్సార్ ప్రభుత్వం ఉద్యమాంధ్రప్రదేశ్గా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేక వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలు ఎంపీలు గుడ్ బై చెబుతున్నారన్నారు. జగన్కు ఓటమి భయం పట్టుకుందని అందుకే రాజీనామా చేసే వారిని పార్టీలో నిలిపేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తెలియదు పార్టీ అత్యధిక మెజార్టీ గెలుస్తుందని చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పులిరామయ్య, మనోహర్ ఆచారి, మురళి, గిరీష్ కుమార్, రవి కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తొందరలో ఆర్టిఓ ఆఫీస్ అందిస్తా ఎం.సునీల్ చక్రవర్తి



**గూడూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

గూడూరు రూరల్ మండల పరిధిలోని రాష్ట్ర రవాణా శాఖ సభ్యులైన ఎం సునీల్ చక్రవర్తి మీడియా తో మాట్లాడుతూ రెవెన్యూ శాఖ పరిధిలోని నాలుగు ఎకరాల భూమిని ఆర్టీవో ఆఫీస్ నిర్మాణానికి కేటాయించగా కేటాయించి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఆర్టీవో అధికారులుకు కూడాఆర్టీవో అధికారులుకు కూడా అవగాహన లేక ఇన్ని రోజులు అలాగే ఉండిపోయింది... ఇప్పుడు ఆర్టీవో ఆదినారాయణ రవాణా శాఖ సభ్యులు సునీల్ చక్రవర్తి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి మార్గం చూస్తానని చెప్పడం జరిగింది అవగాహన లేక ఇన్ని రోజులు అలాగే ఉండిపోయింది ఇప్పుడు ఆర్టీవో ఆదినారాయణ రవాణా శాఖ సభ్యులు సునీల్ చక్రవర్తి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి మార్గం చూస్తానని చెప్పడం జరిగింది మీడియా సమావేశంలో తెలియజేశారు ఈ సమస్యపై రోడ్డు రవాణా శాఖ మంత్రి ని కలిసి ఈ సమస్యపై తొందరలో ఆర్టీవో ఆఫీస్ నిర్మిస్తామని తెలియజేశారు ఇప్పుడు ఉన్న పోటుపాలెం పరిధిలోని ఆర్టీవో కార్యాలయాన్ని ఈ నిర్మాణాన్ని పూర్తిచేసిన వెంటనే అక్కడికి మారుస్తామంటూ డివిజన్ పరిధి లోని అన్ని సౌకర్యాలు అందు బాటులో తెస్తామంటూ ఎం సునీల్ చక్రవర్తి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఆదినా రాయణ, బ్రేక్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## అమ్మవారి సేవలో రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్

**తిరుచానూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీవో గోవింద రాజన్, ఏవిఎస్వో శైలేంద్ర బాబు, ఏఈవో రమేష్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, సూపరిం టెండెంట్ శేషగిరి, వి.ఐ. రామ్మో హన్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, గణేష్, సుభాస్కర్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## తొందరలో అందిస్తా : ఎం. సునీల్ చక్రవర్తి






**గూడూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

గూడూరు రూరల్ మండల పరిధిలోని రాష్ట్ర రవాణా శాఖ సభ్యులైన ఎం సునీల్ చక్రవర్తి మీడియా తో మాట్లాడుతూ రెవెన్యూ శాఖ పరిధిలోని నాలుగు ఎకరాల భూమిని ఆర్టీవో ఆఫీస్ నిర్మాణానికి కేటాయించగా కేటాయించి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న దాన్ని పట్టించుకోని అధికారులు అంటూ మీడియా సమావేశంలో తెలియజేశారు ఈ సమస్యపై రోడ్డు రవాణా శాఖ మంత్రి ని కలిసి ఈ సమస్యపై తొందరలో ఆర్టీవో ఆఫీస్ నిర్మిస్తామని తెలియజేశారు ఇప్పుడు ఉన్న పోటుపాలెం పరిధిలోని ఆర్టీవో కార్యాలయాన్ని ఈ నిర్మాణాన్ని పూర్తిచేసిన వెంటనే అక్కడికి మారుస్తామంటూ డివిజన్ పరిధిలోని అన్ని సౌకర్యాలు అందుబాటులో తెస్తామంటూ ఎం సునీల్ చక్రవర్తి తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఆర్టీవో ఆదినారాయణ, బ్రేక్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ప్రకటించిన సీ.ఎం. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మా హృదయపూర్వక ధన్యవాదాలు

- తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి



**తిరుచానూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చంద్రగిరి యువరాజు చెవి రెడ్డి మోహిత్ రెడ్డి కి చంద్రగిరి నియోజ కవర్గ బాధ్యతలు, ఎమ్మెల్యే అభ్యర్థిగా అప్పగించిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపిన తిరుపతి రూరల్ మండలం తూర్పు విభాగ వైయస్సార్సీపి అధ్యక్షులు, తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి, యోగి మల్లవరం శివాలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, బ్రాహ్మణ పట్టు ఎంపీటీసీ యోగానంద రెడ్డి, తిరుచానూరు ఎంపీటీసీ నరేష్ రెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు.

## సాయం చేసే గుణం సీఎంది : నేదురుమల్లి

**బాలాయపల్లి, జనవరి 4 (శ్రీచక్ర) :**



ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సాయం చేసే గుణం ఉంది కాబట్టే నేడు కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బాలయ్య పల్లి మండలంలో 84 కొత్త పింఛన్లు మంజూరు అయిన పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ అవసరములో ఉన్నారో వాటిల్ని గుర్తించి వెంటనే సంక్షేమ పథకాలు లాగా అందించడం జరుగు తుందన్నారు. అంతేకాకుండా సంక్షేమ పథకాలు అందించేందుకు అధికారులు శక్తివంతులు లేకుండా కృషి చేయాలి అన్నారు. అనంతరం ఎంపీడీవో ఆధ్వర్యంలో కొత్త పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వెందోటి కార్తీక్ రెడ్డి, ఎంపీడీవో ప్రమీల రాణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వ ప్రచార బాధ్యత ప్రజలదే





- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- ప్రతిపక్ష పార్టీ గతంలోనే చెయ్యలేదు, ఇప్పుడు చేస్తారని ప్రజలు నమ్ముతారా
- జగనన్న వ్యవస్థలు దేశానికే ఆదర్శం
- ఏఎస్ పేటలో పింఛను పెంపు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

**ఎస్ పేట. జనవరి 4 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన చూస్తున్న ప్రజలందరూ జగనన్న సంక్షేమాన్ని కొనసాగించేలా, మళ్లీ జగనన్నకు ముఖ్యమంత్రిగా చేసుకునేలా సంక్షేమ ప్రభుత్వ ప్రచార బాధ్యత ప్రజలందరూ తీసుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఏఎస్ పేట ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ పింఛను కానుక పెంపు ఉత్సవాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక పింఛను తీసుకోవాలంటే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో స్వయంగా చూసిన జగనన్న వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హతే ప్రమాణికంగా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా కులమతాలకు, పార్టీలకు అతీతంగా పింఛన్లు అందచేయడం జరిగిందని వివరించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ పింఛను కానుక రూ.3వేలు అందచేస్తుండడంతో వారికి ఆర్థిక భరోసా లభిస్తోందని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేసినప్పుడు పింఛను వల్ల లబ్దిపొందుతున్న వృద్దులను, దివ్యాంగులను చూడడం జరిగిందని, సామాజిక పింఛను వారిని ఏ విధంగా ఆదుకుంటుందో తెలుసుకున్నానమని అన్నారు. గత ప్రభుత్వం 25 లక్షల సామాజిక పింఛన్లు అందచేస్తుంటే ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 66 లక్షల సామాజిక పింఛన్లు అందచేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఆదాయ సవరణ నిర్ణయం ద్వారా ప్రతి పేదవానికి పింఛన్లు అర్హత సాధించి నేరుగా ఆర్థిక భరోసా జీవిస్తున్నారని అన్నారు. గతంలో ఒక నూతన పింఛను మంజూరు కావాలంటే పచ్చ జెండా పట్టుకుని తిరిగి వారినో, వాళ్ల ఏర్పాటు చేసిన కమిటి సభ్యులను ప్రసన్నం చేసుకుంటేనే పింఛను లభించేదని, ప్రతిపక్ష పార్టీ పింఛనను రాజకీయవస్తువుగా మార్చి పేదవాడి హక్కును దూరం చేసేలా దీనిని ప్రచార ఆయుధంగా మార్చివేసిందని, ముఖ్యమంత్రి జగనన్న ఈ పద్దతిని పూర్తిగా మార్చి పేదవాడికి పింఛను తమహక్కులా చేశారన్నారు. వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి నెల 1వ తేది పింఛను లబ్దిదారుల ఇంటికే వెళ్లి అందచేసేలా చూశారని, నాలుగు సంవత్సరాల అనంతరం ఈ పరిస్థితిని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు వాలంటీర్ల వ్యవస్థపై ఆరోపణలు చేశారని, ఇలా ఆరోపణలు చేస్తూ వాలంటీర్ల వ్యవస్థను తీసివేసి పింఛనుదారులను ఇబ్బందులకు గురిచేయాలనే ఆలోచన చేస్తున్నారని అన్నారు. వాలంటీర్ల వ్యవస్థపై ప్రజలందరికి ఎంతో సేవలు అందచేస్తుందని, అలాంటి వ్యవస్థను ప్రజా సహకారం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించారన్నారు. ఇలా ప్రజా మద్దతుతో సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రిపై ప్రతిపక్ష పార్టీలు ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆరోపణలకు దిగుతున్నాయన్నారు. గతంలో వారు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చని వారు, ప్రస్తుతం చెబుతున్నా హామిలను నెరవేరుస్తారా అని ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చేస్తామన్నారని, ఉద్యోగాలు, నిరుద్యోగభృతి ఇలాంటివి చూస్తేనే వారు ప్రస్తుతం ఇస్తున్న హామిలు ఎంత మేరకు నెరవేరుస్తారో ప్రజలకే తెలుస్తుందన్నారు. జగనన్న తాను ఇచ్చిన మాటప్రకారం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించి ఆర్థికంగా అభివృద్ది చేశారని, అలాంటి జగనన్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరూ విస్తృత ప్రచారం నిర్వహించి 175కు 175 స్థానాల్లో వైస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలన్నారు.

## వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభపరిణామం

- జలదంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దివి నరేంద్ర చౌదరి



**జలదంకి, జనవరి 4 (శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి బిడ్డ వైయస్ షర్మిల ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామం అని జలదంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దివి నరేంద్ర చౌదరి తెలిపారు. వైఎస్ షర్మిల రాకను ప్రతి కార్యకర్త ఆనందంతో ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజులలో రాష్ట్ర కాంగ్రెస్ లో మంచి మార్పులు చోటు చేసుకుంటాయని కాంగ్రెస్ పూర్వ వైభవం దిశగా దూసుకు వెళ్లడం ఖాయమన్నారు. ఇప్పటికే కొన్ని పార్టీలలోని నాయకులు తమతో టచ్ లో ఉన్నారని, త్వరలో వారందరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిన ప్రతి ఒక్కరు మళ్ళీ తిరిగి కాంగ్రెస్ లోకి రావలసిందిగా ఆహ్వానిస్తామని తెలిపారు.

## జగన్ కృషితో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట

- 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేసిన బ్రాహ్మణక్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్



**జలదంకి, జనవరి 4 (శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న కృషి వల్ల బాలల భవిష్యత్తుకు బంగారు బాట పడిందని బ్రాహ్మణక్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్ తెలిపారు. జలదంకి మండలం బ్రాహ్మణక్రాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ట్యాబులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాకర్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ బడుల్లో చేర్చడానికి తల్లిదండ్రులు ఆలోచించే వాళ్లని కానీ సీఎం వైఎస్ జగన్ ఆలోచనతో పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోందని విద్యార్థుల భవిష్యత్తు మారుతోందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించలేదన్నారు. ఇప్పుడు నాడు నేడు ద్వారా పాఠశాలలు రూపుమార్చుకున్నాయన్నారు. సీఎం జగన్ ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య వల్ల భవిష్యత్తుకు బంగారు బాట పడిందన్నారు. ప్రతి పేదవాడు చదువుకోవాలన్న సంకల్పంతో అమ్మఒడి, విదేశీ విద్యాదీవెన, విద్యాకానుక, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, ఫీజ్ రీయింబర్స్ మెంట్ వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఉన్నత వర్గాలతో పాటు అణగారిన వర్గాలకు కూడా నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ పరిచిన బాటలో నడిచి విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరాలని అప్పుడే జగన్ దార్శనికతకు సరైన అర్థం వస్తుందన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డా. మాసిలామణీని ఇబ్బందులకు గురి చేస్తున్న.. వనిపెంట సుబ్బారెడ్డి ని అరెస్టు చేయాలి

- ఎమ్మార్పీఎస్, ఏడీపీఎస్ సంఘాల డిమాండ్



**ఉదయగిరి/వింజమూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**

వింజమూరులోని ప్రముఖ వైద్యులు మాజీ డిఎంహెచ్ఓ డా మాసిలామణీ పై కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తూ నేడు వింజమూరు స్థానిక ఆర్ & బీ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఏడీపీఎస్ జిల్లా నాయకులు గుజ్జు చెన్నయ్యలు మాట్లాడుతూ దాదాపు ముప్పై అయిదు సంవత్సరాల నుండి మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో డా మాసిలామణీ వైద్య సేవలు అందిస్తూ పేద ధనిక తారతమ్యాలు లేకుండా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. అటువంటి మంచి వ్యక్తిని దాదాపు పది హేను రోజులగా ఆ ప్రాంతంలో రోడ్ వేస్తున్న కాంటాక్టర్ అయినా వనిపెంట సుబ్బారెడ్డి రోడ్ వేసే క్రమంలో అదే లైనులో మూడు ఇల్లు ఉంటే రెండు ఇళ్లకు రోడ్ వేసి కేవలం ఎస్సీ దళితుడనే కారణంతో ఆయన ఇంటి వరకు నిర్దాక్షిణ్యంగా రోడ్ వేయకుండా ఆపేశారు. అంతేకాకుండా రోడ్ వేసిన మరుక్షణం నుండి హాస్పిటల్ కు ఎవరు రాకుండా ఆ రహదారిని నిర్బంధించి ఎక్కడ లేని విధంగా వాటర్ క్యూరింగ్ పేరుతో దాదాపు పది రోజులు పాటు హాస్పిటల్ కు వచ్చే రోగులను మరియు అత్యవసరంగా వచ్చే వారికి ఇబ్బందులు గురిచేస్తూ అదే కాకుండా ఆయనను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన వారు ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదని ఒక పక్క ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మరో సారీ నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్లెక్సీ పై నల్లటి ఆయిల్ ను పోసి మరీ అవమాన కరంగా వ్యవహరిస్తున్న షాడో ఎంపీపీ వనిపెంట సుబ్బారెడ్డి ని జిల్లా ఉన్నతాధికారుల స్పందించి ఇరవై నాలుగు గంటల్లో అరెస్ట్ చేయాలని అన్నారు.లేదంటే ఎమ్మార్పీఎస్ ఏడీపీఎస్ మరియు అన్ని దళిత ప్రజా సంఘాలను కలుపుకుని ఎంతటి త్యాగానికైన సిద్దపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మంద సుజాత మాదిగ ఎంఎస్పీ మరియు దళిత సంఘాల నాయకులు పి.నారాయణ, ఎన్.క్రిష్ణ, పి.బాల కేశవులు, జి. వెంగళరావు,జి. రవీంద్ర, జి. రాజా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత : ఎస్సై ఉమా శంకర్

**ఉదయగిరి/దుత్తలూరు, జనవరి 4 (శ్రీచక్ర) :**



దుత్తలూరు మండలంలోని నందిపాడులో అక్రమంగా మద్యం విక్రస్తున్న వ్యక్తిని గురువారం నాడు స్థానిక ఎస్సై ఉమశంకర్ తన సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ విక్రయదారుడు దగ్గర నుండి 12 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ముందస్తుగా అందిన సమాచారం ప్రకారం దాడులు నిర్వహించామని తెలిపారు. అలాగే మండలంలో ఎవరైనా అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.అక్రమ మద్యం అమ్మతుంటే తమకు సమాచారం అందివ్వాలని కోరారు. స్థానిక ప్రజలు మహిళలు ఎస్సై ఉమా శంకర్ ను అభినందిస్తున్నారు.

## జలదంకి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్





**జలదంకి, జనవరి 4 (శ్రీచక్ర) :**

జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక గ్రామంలో వేలమూరి అన్నపూర్ణమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. వారి చిత్ర పటమునకు పుష్పాంజలి ఘటించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగినది. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగినది. అనంతరం బ్రాహ్మణక్రాక గ్రామ టిడిపి అధ్యక్షులు అక్కల శ్రీనివాసులు రెడ్డి తండ్రి అక్కల వెంకారెడ్డి స్వర్గస్తులైనారు. కాకర్ల సురేష్ వెంకారెడ్డి ప్రార్థివ దేహమునకు పుష్పాంజలి ఘటించి వారి అకాల మరణమునకు చింతిస్తూవారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఆయన వెంట కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కాసు చెంచునాయుడు, గంట అశోక్, ముప్వ శ్రీహరి,మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు.

## వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ

- పాల్గొన్న నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డి

**ఉదయగిరి/దుత్తలూరు/వరికుంటపాడు, జనవరి 4 (శ్రీచక్ర) :**



జగన్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు, పేదలకు పెద్దపీట వేయడం జరిగింది అని ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అన్నారు.గురువారం నాడు వరికుంటపాడు ,దుత్తలూరు మండల కేంద్రాల్లో ని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు నూతనంగా పెంచిన పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త రాజ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్నింటిలో బీసీ లకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బిసి లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని ప్రభుత్వం నిరూపించిందన్నారు. వై ఎస్ ఆర్ చేయూత, నేతన్న హస్తం, రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు , ఆటో వాలా లకు ఆర్థిక సహాయం బీసీ లకు చెందిన విద్యార్థుల తల్లులకు అమ్మఒడి తదితర పథకాల ద్వారా సింహభాగం బీసీ లు లబ్ది పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. జగన్ పాలనలోనే సామాజిక న్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో 53 కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి సామాజిక న్యాయం కల్పించడం జరిగిందని తెలిపారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. హామీలను నెరవేర్చడంలో దేశానికే ఆదర్శంగా సీఎం జగన్ నిలిచారన్నారు. జగనన్న పాలనకు వంద శాతం మార్కులును ప్రజలు వేస్తున్నారన్నారు.ఇన్ని సంక్షేమ పథకాలను ఏ ప్రభుత్వంలో చూడలేదు అని తెలిపారు. అక్క చెల్లెమ్మలకు అండగా వైఎస్ఆర్ ఆసరా పథకం పెట్టి ఇంటింటా మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. ఎన్నికల వేళ కల్లబొల్లి కబుర్లు తో ప్రతిపక్షాలు ప్రతి గడపకు సంచుల డబ్బులతో వస్తారని పొరపాటున నమ్మితే సంక్షేమ పథకాలు ఆగిపోతాయి అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యే గా అలాగే నెల్లూరు ఎంపి గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను గెలిపించుకొని జగనన్న ఋణం తీర్చుకోవడం ద్వారా అభివృద్ధి సంక్షేమ పాలన చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కన్వీనర్లు దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతి నాయుడు, తుమ్మల వెంగయ్య, ఎల్చి మాలకొండయ్య, ఎంపీపీ వెంకట లక్ష్మమ్మ, మాజీ ఏఎంసీ ఆలి అహ్మద్, మాగంటి శ్రీనివాసులు, బొడ్డు వెంకటేశ్వర రెడ్డి, షేక్ జిలాని భాష తదితర మండల నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి ఆగిన అభివృద్ధిని కొనసాగిస్తా





- డ్రైనేజ్ సమస్యతో కంపు కొడుతున్న ఉదయగిరి పట్టణం
- దొంగ సిమెంట్ పట్టుకుంటే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులా
- వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం
- ఉదయగిరిని పర్యాటక కేంద్రంగా మారుస్తా
- మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు

**ఉదయగిరి, జనవరి 4 (శ్రీచక్ర) :**

ఉదయగిరి పట్టణంలో దిలార్ బావి వీధిలో గల ముస్లిం కాలనీలో గురువారంతో ఆరవ రోజు ప్రజా దీవెన యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు పాల్గొన్నారు. అనంతరం ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకుంటూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయగిరి పట్టణంలో చాలా సమస్యలు పేరుకు పోయాయన్నారు. ఎక్కడ చూసినా మురికి నీరు విజ్రుంభిస్తుందని సరైన కాలువలు లేక రోడ్ల మీదకి మురికి నీరు వస్తున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరు చూస్తే మూడు నాలుగు రోజులకు వస్తున్నాయంటూ ఆవేదన చెందారు. తాను అధికారంలో ఉన్నప్పుడు త్రాగునీరు కోసం నియోజకవర్గానికి 460 కోట్ల రూపాయలతో మంచి నీటి పథకాలు తెస్తే దానిని వైసీపీ ప్రభుత్వం వచ్చి నిర్వీర్యం చేసిందని తెలిపారు. అలాగే మండలంలో ప్రభుత్వ సిమెంట్ బస్తాలతో అక్రమంగా నాయకులు అధికారులు ఇల్లు నిర్మిస్తుంటే ఆ విషయాన్ని బట్టబయలు చేసేటప్పటికి తమ నేతలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో తాను ఎప్పుడు ఇటువంటి ఆక్రమ కేసులు ప్రోత్సహించలేదని కానీ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలోనూ మరియు నియోజకవర్గంలోనూ తెలుగుదేశం పార్టీ నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి తీవ్రంగా వేధిస్తున్నారని అన్నారు. కొంతమంది పోలీసులు వైసీపీ నేతలకు తొత్తులుగా మారి తమ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అంటారు. రాబోయే ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని పోలీస్ అధికారులు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తమ కార్యకర్తలపై బనయించిన అక్రమ కేసులకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థ అద్వానంగా ఉందని తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధిని మొదలుపెట్టి ఉదయగిరి పట్టణాన్ని పర్యాటక ప్రాంతముగా తీర్చిదిద్దుతానని అలాగే పట్టణంలో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి సదుపాయం తదితర సౌకర్యాలు తీరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కన్వీనర్ బయన్న యూనిట్ ఇంచార్జ్ రియాజ్ తదితర మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు అండగా తెలుగుదేశం పార్టీ

- మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి బొల్లినేని





**ఉదయగిరి, జనవరి 4 (శ్రీచక్ర) :**

చిరు వ్యాపారులకు నిరంతరం టీడీపీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు అభయమిచ్చారు. గురువారం నాడు ఉదయగిరి పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి పట్టణంలో చిరు వ్యాపారస్తులను కలిసి వైసీపీ పాలనలో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడుతూ చేయూత, చేదోడు అంటూ మోసం చేస్తున్నారని, రజకులు, నాయీ బ్రాహ్మణులకు ఆదరణ పథకాలు ద్వారా పనిముట్లు పంపిణీ చేసి ఆ వర్గాల వారికి ఉపాధి అవకాశం కల్పించడం జరిగిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ పథకాలను రద్దు చేశారని అని అన్నారు. అలాగే రాష్ట్రంలో వివిధ వర్గాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి హడావుడి చేశారే తప్ప పైసా రుణం కార్పొరేషన్లకు ఇవ్వలేదని చెప్పారు. అలాగే చిరు వ్యాపారులపై వివిధ పన్నుల రూపంలో మోపిన భారాన్ని టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిల చేరికతో వచ్చే నష్టం లేదు: కొడాలి నాని

**విజయవాడ,జనవరి4(శ్రీచక్ర) :** షర్మిల కాంగ్రెస్‌లో చేరడంపై వైసీపీ నేత కొడాలి నాని భిన్నంగా స్పందించారు. వైసీపీపై షర్మిల ప్రభావం ఉండదని కొడాలి నాని తేల్చి చెప్పారు. అంతేకాదు ఎన్టీఆర్ కూతురు పురంధేశ్వరి పేరుని ఆయన తెరపైకి తెచ్చారు. ఎన్టీఆర్ కూతురు బీజేపీ అధ్యక్షురాలు అయినట్లే, వైఎస్ కూతురు కాంగ్రెస్ కు అధ్యక్షురాలు అవుతుందేమో అని కామెంట్ చేశారు. పురంధేశ్వరి టీడీపీ ఓట్లు ఎన్ని చీల్చగలదో షర్మిల కూడా వైసీపీలో అన్నే ఓట్లు చీల్చగలదని కొడాలి నాని వ్యాఖ్యానించారు. పురంధేశ్వరి ప్రభావం టీడీపీపై ఎంత ఉంటుందో.. షర్మిల ప్రభావం వైసీపీపై అంతే ఉంటుందన్నారు. ఎన్టీఆర్ కూతురు పురంధేశ్వరి బీజేపీ అధ్యక్షురాలిగా ఉండి, 175 సీట్లు పోటీ చేస్తే టీడీపీ లాభమా? నష్టమా? ఎంతవరకు డ్యామేజ్ అవుతుంది? ఎన్టీఆర్ కూతురు బీజేపీలో ఉంటే అక్కడ ప్రభావం చూపించనప్పుడు ఇక్కడ మాత్రం ఏం ప్రభావం చూపిస్తారు? దాని వల్ల టీడీపీకి ఎంత డ్యామేజీ ఉంటుందో కాంగ్రెస్ వల్ల, వైఎస్ షర్మిల వల్ల మా పార్టీకి అంతే డ్యామేజ్ ఉంటుందని కొడాలి నాని అన్నారు. షర్మిల కాంగ్రెస్ లో చేరితే.. నష్టం లేదన్న రీతిలో ఆసక్తికరంగా మారింది.

## కొడాలి నాని, వైసీపీ నేతలపై కేసుల కొట్టివేత

- విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టు నిర్ణయం

**విజయవాడ,జనవరి4(శ్రీచక్ర):**

ఎమ్మెల్యే కొడాలి నాని, వైసీపీ నేతలపై టీడీపీ హయాంలో పెట్టిన అక్రమ కేసులను విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టు కొట్టేసింది. నానితో పాటు, మరో ఆరుగురు వైఎస్సార్‌సీపీ నేతలు నిర్దోషులుగా కోర్టు తీర్పునిచ్చింది. 2017లో వినాయకచవితి సందర్భంగా గుడివాడలో నాని నిర్వహించిన అన్న సమారాధనను పోలీసుల ద్వారా టీడీపీ ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేసింది. డీఎస్పీ మహేష్ నేతృత్వంలో అన్నదానాన్ని పోలీసులు అడ్డుకోబోగా, అన్నం పెడుతుంటే అడ్డుకోవడమేంటని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రశ్నించారు. భోజనం చేస్తున్న టేబుళ్లను పోలీసులు నెట్టి వెయ్యడంతో దుమారం చెలరేగింది. ప్రశ్నించినందుకు ఎమ్మెల్యే నాని, వైసీపీ నాయకులు గుడ్లవల్లేరు బాబ్జి, కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్ సహా మరో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి జరిగిన విచారణలో పోలీసులు చూపినవి తప్పుడు సాక్ష్యాలని న్యాయమూర్తి నిర్ధారించారు. వైఎస్సార్‌సీపీ నాయకులపై పెట్టిన తప్పుడు కేసులను కొట్టేస్తూ ప్రజా ప్రతినిధుల కోర్టు తీర్పు ఇచ్చింది.

## పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు: కెటిఆర్

**హైదరాబాద్,జనవరి4(శ్రీచక్ర):**

పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో జగిత్యాల జిల్లా జడ్పీ చైర్మన్ దావ వసంతసురేష్, జడ్పీటీసీ సభ్యులు, జిల్లా నాయకులు గురువారం కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీచైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌పై వస్తున్న అవిశ్వాస తీర్మానం పూర్తి అబద్ధమని, పూర్తి పదవికాలం పాటు ఆమెనే కొనసాగుతారని జడ్పీటీసీలు కేటీఆర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జడ్పీ చైర్మన్, జిల్లా పరిషత్ సభ్యులకు దిశా నిర్దేశర చేశారు.

## వైసిపిలో అవకాశం లేకే కాంగ్రెస్‌లో చేరిక

- షర్మిల చేరికతో మాకు వచ్చే నష్టం లేదు
- ఎపి రాజకీయాల్లో ఆమె ప్రభావం ఉండదు
- ఎవరు ఎక్కడ చేరినా విజయం మళ్లీ జగన్‌దే
- వైసిపి నేత వైవి సుబ్బారెడ్డి వ్యాఖ్య

**అనకాపల్లి,జనవరి4(శ్రీచక్ర) :**

వైసీపీలో అవకాశం లేకే షర్మిల తెలంగాణలో కొత్త పార్టీ పెట్టుకుందని కాంగ్రెస్‌లో వైఎస్ షర్మిల పార్టీ విలీనంపై వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. న్నారు. అక్కడ ఉన్న రాజకీయ పరిస్థితులను బట్టి కాంగ్రెస్‌లో విలీన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. షర్మిల తాజా నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కానీ, రాజకీయాలకు కానీ ఎలాంటి సంబంధం లేదని అన్నారు. షర్మిలతో సహా ఎవరు ఏ పార్టీ లో చేరినా, ఎన్ని పార్టీలు కలిసి కూటమిగా చేరినా ప్రజల ఆశీస్సులు జగన్‌పైనే ఉన్నాయన్నారు. జగన్ కాకుండా వేరే వాళ్ళు ముఖ్యమంత్రి అయితే పేద కుటుంబాలు నష్టపోతాయని అన్నారు. అందుకే ప్రజల ఆశీస్సులు తమతోనే ఉంటాయని స్పష్టం చేశారు. లోకేష్ నావ మునిగి పోయిందని.. జాకీలు వేసి లేపుతున్నారని.. అయినా లేవడం లేదని వైవీ సుబ్బారెడ్డి ఎద్దేవా చేశారు. ఎవరు ఏ పార్టీలో చేరినా తమకు వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని సుబ్బారెడ్డి అన్నారు. ఏపీ ప్రజలు మరోసారి సీఎం జగన్‌నే సీఎం అవ్వాలని అనుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్ విజయం సాధిస్తారని అన్నారు. ఎవరు కూటములు కట్టినా తమకు ఏ మాత్రం భయం లేదని అన్నారు. షర్మిల వైసీపీలో చేరే అవకాశం లేకే షర్మిల తెలంగాణలో కొత్త పార్టీ పెట్టుకున్నారని అన్నారు. అక్కడ ఉన్న రాజకీయ పరిస్థితులను బట్టి ఆమె కాంగ్రెస్‌లో తన పార్టీని విలీనం చేయాలని నిర్ణయం తీసుకున్నారని వైవీ సుబ్బారెడ్డి అభిప్రాయపడ్డారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా ఎవరు ఏ పార్టీలో చేరినా.. ఎన్ని పార్టీలు మారినా తమకు వచ్చే ఇబ్బంది ఏమీ లేదని సుబ్బారెడ్డి అన్నారు. జగన్ కాకుండా మరొకరు ఏపీకి ముఖ్యమంత్రి అయితే పేద కుటుంబాలు నష్ట పోతాయని సుబ్బారెడ్డి అన్నారు. అందుకే ప్రజల ఆశీస్సులు తమకే ఉన్నాయని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. లోకేశ్ నావ మునిగి పోయిందని అయినా జాకీలు వేసి లేపుతున్నారని ఎద్దేవా చేశారు. అయినా లోకేశ్ పైకి లేవడం లేదని వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు. వైఎస్ఆర్ సీపీలో పార్టీ అధిష్ఠానం గెలుపు కోసం చేస్తున్న మార్పుల గురించి కూడా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు. పార్టీ పరంగా కొన్ని నిర్ణయాలు తీసుకుంటున్నామని, అన్ని నియోజకవర్గాల్లో మార్పులు చేస్తున్నామని అన్నారు. ఇది కొంతమందికి నచ్చకపోవచ్చని.. కానీ పార్టీ మాత్రం గెలుపైనే ఫోకస్ చేస్తుందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.

## రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక

- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

**హైదరాబాద్,జనవరి4(శ్రీచక్ర):**

తెలంగాణలోని ఖాళీ అయిన రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి శాసనసభ ఎన్నికల్లో గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపింది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకానున్నది. 18వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనున్నది. 19న నామినేషన్ల పరిశీలన, 22 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంటుంది. 29న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఫిబ్రవరి 1న ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. తెలంగాణలోని రెండు స్థానాలతో పాటు యూపీలోని ఒక ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

## మినిమమ్ బ్యాలెన్స్ పేరుతో సర్‌ఛార్జీలకు బ్రేక్

- బ్యాంకులను ఆదేశించిన ఆర్‌బిఐ

**ముంబై,జనవరి4(శ్రీచక్ర) :** బ్యాంక్‌ఖాతా ఉండి ఎలాంటి లావాదేవీలు జరపని వినియోగదారులపై విధించే ఛార్జీలకు సంబంధించి ఆర్‌బీఐ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏళ్లు గడుస్తున్నా బ్యాంక్‌ఖాతాలో ఎలాంటి లావాదేవీలు జరపని వారి అకౌంట్‌లో మినిమం బ్యాలెన్స్ లేదంటూ ఛార్జీలు వేస్తూంటారు. ఇకపై ఎలాంటి లావాదేవీలు లేకుండా ఇన్‌ఆపరేటివ్‌గా ఉన్న ఖాతాలపై మినిమం బ్యాలెన్స్ లేదంటూ ఛార్జీలు వేయకూడదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులను ఆదేశించింది. అలాగే స్కాలర్‌షిప్ నగదును పొందడం కోసం లేదా ప్రత్యక్ష నగదు బదిలీల కోసం ఓపెన్‌చేసిన బ్యాంక్‌ఖాతాల్లో రెండేండ్లకుపైగా ఎలాంటి లావాదేవీలు జరగకపోయినా వాటిని ఇన్‌ఆపరేటివ్ ఖాతాలుగా పరిగణించకూడదని స్పష్టం చేసింది. అన్÷-లకెయిమ్డ్ బ్యాంక్ డిపాజిట్లను తగ్గించే చర్యల్లో భాగంగా, ఇన్‌ఆపరేటివ్ ఖాతాలపై విడుదల చేసిన తాజా సర్క్యులర్‌లో బ్యాంకులకు ఆర్బీఐ ఈ సూచనలు చేసింది. ఏప్రిల్ 1 నుంచి ఈ కొత్త మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయి. బ్యాంకింగ్ వ్యవస్థలో పేరుకుపోయిన అన్÷-లకెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించడానికి, సదరు డిపాజిట్లు వాటి నిజమైన హక్కుదారులు/ వారసులకు చేరడానికి బ్యాంకులు, ఆర్బీఐ ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలకు ఈ కొత్త మార్గదర్శకాలు ఉపయోగపడుతాయని సర్క్యులర్ ద్వారా తెలిసింది.

## పెట్టుబడులు పెడతామంటే విమర్శలా

- ఆదానీ గ్రూప రాకపై మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జనవరి4(శ్రీచక్ర) :** అదానీ గ్రూప్ పెట్టుబడులపై వస్తున్న విమర్శలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్రానికి పెట్టుబడులు కావాలని.. పెట్టుబడులు పెట్టేవాళ్లకి వెల్కమ్ చెబుతున్నామన్నారు. అందులో భాగంగానే తెలంగాణలో అదానీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారని తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో అదానీ గ్రూప్ కలిసివస్తామని చెప్పారు. అదానీ గ్రూప్ వాళ్ల పెట్టుబడులు ఎవరికి తెలియకుండా చేసిందేమీ కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతా పారదర్శకమేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## జనసేన ఎప్పటికీ మా మిత్రపక్షమే: పురందేశ్వరి

**అమరావతి,జనవరి4(శ్రీచక్ర) :** జనసేన తమ మిత్ర పక్షమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఏ పార్టీలో చేరితే తమకెందుకు అని, తమ పార్టీ బలోపేతం కోసం తాము పని చేస్తామని పురందేశ్వరి తెలిపారు. నాదెండ్లతో భేటీ మర్యాద పూర్వకమేనని, శివప్రకాష్ జీని కలవడానికే మనోహర్ వచ్చారని అన్నారు. షర్మిల ఏ పార్టీలో చేరితే మాకెందుకు. మా పార్టీ బలోపేతం కోసం మేము పని చేస్తాం అన్నారు. పొత్తులతో పాటు పార్టీ బలోపేతంపై చర్చించాం. పొత్తులపై మా అభిప్రాయాలను అధిష్టానానికి వివరిస్తాం. పొత్తులపై అంతిమ నిర్ణయం మా అధిష్టానం చూసుకుంటుందని పురందేశ్వరి స్పష్టం చేశారు.

# నేడు విడుదల కానున్న భీమా టీజర్

టాలీవుడ్ మాచో స్టార్ గోపీచంద్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేయగా.. అభిమానుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. భీమా టీజర్‌ను ఈ నెల 5న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. తాజాగా ఈ టీజర్ టైంను కూడా చిత్రబృందం ప్రకటించింది. రేపు మధ్యాహ్నం 1.11 గంటలకు టీజర్‌ను వదలనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఈ సినిమాలో గోపీచంద్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తుండగా.. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. 'సలార్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నాడు.



# పవర్‌ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో కాజల్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సత్యభామ'. ఇందులో కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్కా సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంది సినిమా. ఈ సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్‌ను కంప్లీట్ చేసినట్లుగా మేకర్స్ తెలిపారు. 35 రోజుల పాటు సాగిన ఈ షెడ్యూల్‌తో సినిమా చిత్రీకరణ 90శాతం పూర్తయ్యింది. ఈ షెడ్యూల్‌లో హ్యూజ్ యాక్షన్ సీన్స్‌ను కాజల్ అగర్వాల్‌ప్లై ÷ట్ మాస్టర్ సుబ్బు చిత్రీకరించినట్లుగా మేకర్స్ ప్రకటించారు. కాజల్ గతంలో ఎప్పుడూ కనిపించని యాక్షన్ మోడ్‌లో ఈ 'సత్యభామ'లో కనిపించబోతోంది. కాజల్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో శ్రమించి ఈ యాక్షన్ సీక్వెన్సులు కంప్లీట్ చేసిందని.. సినిమాలో ఈ పోరాట ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని టీమ్ నమ్ముతోంది. ఇక ఈ సినిమా బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేసి త్వరలోనే ప్రమోషన్స్‌ను, అలాగే విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.






# రవితేజ ఈగిల్ విడుదల వాయిదా పడిందా?

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం ఈగల్ సంక్రాంతి బరినుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కార్తీక్ ఘట్టమనేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ మూవీలో అనుపమపరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. కావ్య థాపర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. సంక్రాతి కానుకగా ఈ సినిమాను జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈగల్ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈగల్ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. ఇక ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ ఒక్క కట్ కూడా చెప్పకపోవడం విశేషం. అయితే ఈ సినిమా వాయిదా పడనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ విషయమే సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇప్పటికే సంక్రాంతికి బాక్సాఫీసు వద్ద మహేష్ బాబు 'గుంటూరు కారం', వెంకటేష్ 'సైంధవ్' సినిమాలు థియేటర్‌లు బుక్ చేసుకోగా.. ఉన్న కొన్ని థియేటర్‌లను 'హనుమాన్' దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఈగల్ విడుదల అవ్వడం ఆ మూవీకి పెద్ద మైనస్ అవుతుందని.. దీనిని వాయిదా వేసుకోవడమే బెటర్ అని నిర్ణయించినట్లు చెపుతున్నారు.

# గుంటూరు కారంలో మీనాక్షి లుక్ విడుదల




'గుంటూరు కారం'లో ఇద్దరు హీరోయిన్లు ఉన్నారు. అయితే... ఇప్పటి వరకు శ్రీ లీల మాత్రమే హైలైట్ అవుతూ వచ్చారు. 'కుర్చీ మడతపెట్టి...' పాట గానీ, అంతకు ముందు వచ్చిన 'ఓ మై బేబీ'లో గానీ సూపర్ స్టార్ మహేష్ బాబుతో పాటు ఆమె స్టెప్పులు వేశారు. సినిమాలో శ్రీ లీలతో పాటు మరొక హీరోయిన్ కూడా ఉన్నారు. ఇవాళ ఆమె లుక్ విడుదల చేశారు. గుంటూరు కారం' సినిమాలో మహేష్ బాబు సరసన మరొక కథానాయికగా మీనాక్షి చౌదరి నటించారు. ఇవాళ ఆమె ఫస్ట్ లుక్ విడుదల చేశారు. రాజీ పాత్రలో ఆమె నటిస్తున్నట్లు తెలిపారు. రమణ పాత్రలో మహేష్ నటిస్తున్న సంగతి తెలిసిందే. రమణతో రాజీ అంటూ లుక్ విడుదల చేశారు. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, శ్రీలీలా ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం గుంటూరు కారం టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన 'కుర్చీ మడతపెట్టి..' పాట పర్‌ఫెక్ట్ మాస్ నంబర్‌గా ఆకట్టుకుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మీనాక్షి చౌదరి లంగావోణీలో ఉండగా.. మహేష్ భుజంపై చేతులు వేసి క్యూట్ లుక్‌లో కనిపిస్తుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**